# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 10
సంపుటి: 3 సంచిక: 12 | ఆగస్టు 31, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## రాష్ట్రానికి పచ్చ తోరణం



- పర్యావరణమే భావితరాల భవిష్యత్తు
- 50% పచ్చదనమే ప్రభుత్వ లక్ష్యం
- జీవ వైవిధ్యానికి చిరునామాగా ఏపీ.. 175 నగర వనాల అభివృద్ధి
- రాష్ట్రానికి 13 వన్య సంరక్షణా కేంద్రాలు, 3 జాతీయ పార్కులు, 2 జూ పార్కులు
- టైగర్ పార్కు, ఏనుగుల సంరక్షణ కేంద్రం
- మంగళగిరిలో ఘనంగా వన మహోత్సవం

# పర్యాటకానికి సొబగులు

- ఆధ్యాత్మిక, ప్రకృతి, హెల్త్ టూరిజంపై విడివిడిగా కార్యాచరణ
- తిరుమల తరహాలో యాదగిరిగుట్టకు ఆలయ బోర్డు
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో హెల్త్ హబ్
- హైదరాబాద్ వెలుపల వెయ్యి ఎకరాల్లో మరో జూ పార్క్
- అనంతగిరిలో ప్రకృతి వైద్య కేంద్రం.. రామప్ప ఆకృతిలో కీసర ఆలయం
- "స్పీడ్ ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పటేల్ రమేశ్ రెడ్డి

హైదరాబాద్ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి, ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను తయారు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటకంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకుని.. వాటిలో మెరుగైనవి అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డిలతో కలిసి శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.



## హైదరాబాద్ నగర అభివృద్ధికి బడ్జెట్ లో 10వేల కోట్లు కేటాయించాము

8

- యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం. వాటికి పూర్తి స్థాయిలో నిధులు.. రక్షణ పట్ల ఇది మా ప్రభుత్వం నిబద్ధత
- ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు లైసెన్స్ లు తీసుకోండి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి.. ఒప్పందం మేరకు ఉద్యోగులకు వేతనాలు చెల్లించండి
- పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగిన HCSCసమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## ప్రజావాణికి మొత్తం 680 దరఖాస్తులు



హైదరాబాద్, ఆగష్టు 30 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 680 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 215, విద్యుత్ శాఖ కు సంబంధించి 98, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 94, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 90, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 64, ఇతర శాఖలకు సంబంధించి 119 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### మరో ఆరు గంటల్లో అరేబియా సముద్రంలో అస్నా తుఫాను

అహ్మదాబాద్ ఆగష్టు 30 : అరేబియా సముద్రంలో మరో ఆరు గంటల్లో తుఫాను(అస్నా) ఏర్పడనుందని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. కచ్ తీరం, ఈశాన్య అరేబియా సముద్రంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడిందని, అది కాస్తా 6 గంటల్లో తుఫానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోంది, రెండు రోజుల్లో తీరం దాటనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే గుజరాత్ రాష్ట్రంలో భారీ వానలు కురుస్తున్నాయి. అంతా జలమయం అయిపోయింది. మొసళ్లు కూడా జనవాసాలలోకి వచ్చేస్తున్నాయి.



## పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్
- జల్‌పల్లి మున్సిపాలిటీహాపరిధిలో బాల గార్డెన్ ఫంక్షన్ హాల్ నుంచి గుర్రం చెరువు వరకూ నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పరిశీలన
- త్వరితగతిన పూర్తికి ముఖ్య కార్యదర్శి ఆదేశం

జల్‌పల్లి :

పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ అధికారులను

## సెప్టెంబర్ లో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు

సెప్టెంబర్ నెలలో బ్యాంకులకు భారీగా సెలవులు ఉన్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ అంశాల ఆధారంగా సెలవులు ఉంటాయి. అయితే.. సెప్టెంబర్ 7న వినాయక చవితి, 16న ఈద్ ఏ మిలాద్ సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకూ సెలవులు ఉన్నాయి. మరోవైపు 1, 8, 15, 22, 29 న ఆదివారాలు కారణంగా సెలవు. కాగా, 14, 28 న రెండు, నాలుగు శనివారాల కారణంగా సెలవు. దేశవ్యాప్తంగా వీటన్నింటితో కలిపి సెప్టెంబర్ నెలలో 15 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవు.

## బదిలీ కార్మికులు రెగ్యులరైజ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు తలమానికమైన సింగరేణిపై దృష్టి పెట్టింది. సింగరేణి ద్వారా హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. సింగరేణిలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సింగరేణిలో పని చేసే బదిలీ వర్కర్లకు యాజమాన్యం గుడ్ న్యూస్ వినిపించింది. సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లు(శాశ్వత ఉద్యోగులు)గా క్రమబద్ధీకరిస్తున్నట్టు సంస్థ ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి ఏడాదిలో 190 రోజులు భూగర్భ గనుల్లో, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు ఒకటి నుంచి వీరిని జనరల్ మజ్దూర్‌లుగా గుర్తించబోతున్నట్లు బలరాం స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. కార్మికులంతా క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నామని బలరామ్ తెలిపారు.ఇదిలా ఉంటే.. ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు సింగరేణి సంస్థ నిధులను ఖర్చుచేయనున్నారు. ఈ సంస్థ ద్వారా డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్టుకు(డీఎంఎఫ్టీ) సమకూరిన నిధులను వినియోగించనున్నారు. నెలకు రూ.13 కోట్లను సింగరేణి సంస్థ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమచేయనుంది. రాష్ట్రంలోని 26,287 స్కూళ్లకు నెలకు రూ.13.61 కోట్లు కానుండగా, 10 నెలలకు రూ.136.10 కోట్లు ఖర్చుచేస్తారు. తాజాగా మూడు నెలలకు సంబంధించి రూ.40.83 కోట్లను విడుదల చేయాలని మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టరేట్ అధికారులు సింగరేణి సంస్థ సీఎండీకి లేఖ రాశారు. డీఎంఎఫ్టీ నిధులను మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఖర్చుచేయాల్సి ఉండగా, నిబంధనలను అతిక్రమించి సర్కారు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చుచేస్తుంది.

# న్యాయవాదులపై దాడులు అనైతికం..!



అవును తెలంగాణ రాష్ట్రం లో వరసగా న్యాయవాదుల పై ఏదో ఒక ప్రాంతం లో వరసగా దాడులు జరుగుతున్నాయి, అటు జూనియర్ మరియు సినియర్ న్యాయవాదుల అంటూ తేడా లేకుండా అటు పోలీసులు, సివిల్ వ్యక్తులు దాడులు చేయడం చట్ట విరుద్ధం చెప్పవచ్చు, ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా జనగాం అనే ప్రాంతంలో, ఒక కేస్ విషయం లో న్యాయవాదులు మాట్లాడడానికి పోలీసు స్టేషన్ కి వెళ్తే అక్కడ ఉన్న సీఐ అతి దురుసుగా ప్రవర్తించిన తీరు మనమందరం చూశాం, గల్లా పట్టుకొని మరి కొట్టిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది, ఒక బాధ్యత గల సీఐ, అన్ని తెలిసిన న్యాయ నిపుణుల పై చెయ్ చేసుకుంటే మరి సామాన్య మానవుని పరిస్థితి ఎంటి? రాష్ట్రంలో మరో సంఘటన కూడా బాధాకరంగా అనిపించింది, హైదరాబాద్ బొరబండ అనే ప్రాంతంలో లో తెల్లవారు జామునే ఒక ఎస్సై న్యాయవాది సంతోష్ పై తీవ్రంగా విరుచుకుపడి అరెస్టు చేసి, కుటుంబ సభ్యుల ముందే తీసుకెళ్లినా ఘటన చూశాం! పోలీసులు తీరు పై న్యాయవాదులు ప్రొటెస్ట్ చేయడం జరిగింది. క్రింది స్థాయి పోలీస్ అధికారుల తీరు పై అందరూ అసహనం వ్యక్తం చేశారు.

**దాడులు అనైతికం:**

ఒక పక్క పోలీసులు, మరో పక్క సివిల్ వ్యక్తులు న్యాయవాదులు పై దాడి చేయడం, అనైతికంగా చెప్పవచ్చు, ప్రధానంగా కాక్షిదారులు కేసులు విషయం పై పూర్వాపరాలు తెలుసుకొని మాట్లాడుకోవాలి, లేకపోతే కేసులు పెట్టుకోవాలి! అంతె కానీ దాడులు హే పరిష్కారం కాదు కదా! ఒక న్యాయవాది న్యాయాన్ని రక్షించే క్రమంలో నే, క్లయింట్ కి న్యాయం కోసం మాత్రమే పోరాటం చేసే వ్యక్తిగా చూడాలి! న్యాయవాది కూడా సర్వీస్ మోటో లోనే పని చేయడం జరుగుతుంది భావించాలి, అంతె తప్ప, ప్రత్యర్థి వ్యక్తులు న్యాయవాదులపై దాడి చేయడం, అందరం న్యాయ వ్యవస్థ ను భ్రష్టు పట్టించడమే అవుతుంది, న్యాయవాది సమాజం లో ఉన్నతంగా వుండే వ్యక్తి, న్యాయవాదులు లేకపోతే వ్యవస్థ అతలాకుతలం అవుతుంది అని చెప్పుకోవచ్చు, కాబట్టి అటు వ్యవస్థ లో ఉన్న ఎవరైనా దాడులు చేయడం అనైతికంగా చెప్పవచ్చు. కొందరి న్యాయవాదుల వల్ల ఎంతో మందికి అప్రతిష్ఠ వస్తుంది అనాలి! బాధితులు కూడా న్యాయవాది నీ ఎంచుకునే క్రమంలో ఆలోచన చేయాలి, మీ సమస్య పై పూర్తిగా వివరణ ఇవ్వాలి! తప్పుడు కేసులు ఇవ్వకూడదు, న్యాయవాది నిజంగా ప్రాక్టిస్ చేస్తున్నాడా! లేదా అని చూసుకోవాలి, అలాంటప్పుడు అటు బాధితులు మరియు న్యాయవాదులు ఇబ్బందులు పడకుండా ఉంటారు, మనమందరం గమనించాలి, కొందరి ఫేక్ న్యాయవాదుల వల్ల, న్యాయవాదుల అందరికీ చాలా ఇబ్బందులు వస్తున్నాయి, అటు బార్ అసోసియేషన్ లు కూడా దృష్టి పెట్టాలి లేకుంటే ఇవన్నీ అరికట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది అని చెప్పుకోవచ్చు.

**న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి:**

మూడేళ్ల క్రితం అంటే 2021 లో కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ 2021 బిల్ ను రూపొందించి, ఆదే ఏడాది శీతాకాల సమావేశాలలో బిల్లును పార్లమెంట్ లో ఆమోదం కోసం పెట్టాలని అన్నారు, కానీ దానిని మరలా పట్టించుకున్న వారు లేరు, నేటికీ మూడేళ్లు అయిన యాక్ట్ కి ఆమోదం లేదు! పోయినా ఏడాది రాజస్థాన్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అసెంబ్లీ లో పెట్టీ ఆమోదం తెలిపింది, దేశంలో మొట్టమదటిసారిగా అడ్వకేట్ యాక్ట్ తెచ్చిన మొదటి రాష్ట్రం గా నిలిచింది, దేశ వ్యాప్తంగా యాక్ట్ నీ వెంటనే అమలు చేసే విధానం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది, ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అడ్వకేట్ యాక్ట్ పై చొరవ తీసుకొని న్యాయవాదులకు న్యాయం చేసే విధానం చేయాలి, అయితె ఈ యాక్ట్ ప్రకారం ముఖ్యంగా కొన్ని నిబంధనలు ఉన్నాయి అందులో ఒక న్యాయవాది నీ అరెస్టు చేయాలంటే కనీసం మేజిస్ట్రేట్ అనుమతి కావాలి, అందులో డీఎస్పీ స్థాయి అధికారి మాత్రమే అరెస్టు చేసే విధంగా ఉంది, అదేవిధంగా ప్రతి ఒక్క సినియర్ మోస్ట్ అడ్వకేట్ లకు వ్యక్తిగతంగా రైఫిల్ ఇచ్చే విధంగా బిల్ లో ఏర్పాటు చేయాలి, ఒక సీనియర్ మోస్ట్ లాయర్ కూడా జడ్జి ర్యాంక్ అని చెప్పాలి, కాబట్టి తెలంగాణ రాష్ట్రం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి అని కోరుకుందాం!ఏదీ ఏమైనప్పటికీ సమాజం లో ఉండే నోబుల్ ప్రొఫెషన్ అయిన న్యాయవాది వృత్తి పై అందరూ నమ్మకంగా ఉండాలి, అటు న్యాయవాదుల పై దాడులు చేయడం సమాజం లో అనైతికం అని అందరు భావించాలి, అందరూ న్యాయంను గెల్పించాలి.

**జై హింద్**

**– కిరణ్ ఫిషర్ అడ్వకేట్**

**సెల్:7989381219**

# పౌరహక్కుల పై అవగాహన




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగష్టు 30) పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం మెట్లీ కుంట గ్రామంలో గ్రామ ప్రజలకు బొంరస్ పేట మండల ఎస్సై అబ్దుల్ రవూఫ్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత దేశ పౌరునిగా ప్రతివ్యక్తి కి సమాజంలో అనేక బాధ్యతలు ఉంటాయని గుర్తుచేశారు. దేశసమగ్రతను,దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రతిపౌరుడు కృషిచేయాలని సూచించారు. సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఎలాంటి నేరాలు ఘోరాలు జరిగిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందేందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తి తగాదాలకు తావీయకుండా సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలనీ,లేదంటే పోలీసులను ఆశ్రయించాలని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, వంటి తదితరులు కేసులు విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీసు బృందం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం .

**– నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి .**

**– కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా తెల్కపల్లి మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అధికారులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రుణమాఫీ, ఉచిత కరెంట్,మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెంటనే స్పందించిన పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ కమీషనర్ వెంకటయ్య కౌన్సిలర్ రియాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 పరిగి పురపాలక పరిధిలోగల శాంతినగర్ ఏరియాలో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి పెద్ద మోరికి ఆనుకొని ఉన్న గోడ పెద్ద మోరిలో పడడంతో వర్షం నీరు నిలిచిపోవడంతో జెసిబి సహాయంతో తొలగించడం జరుగుతుందన్న పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ కమిషనర్ వెంకటయ్య కౌన్సిలర్ రియాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న సాయంత్రం కురిసిన భారీ వర్షానికి 9వ వార్డ్ శాంతినగర్ కాలనీలో పెద్దమోరీలో నాగులపల్లి సుధాకర్ ఇంటి ప్రహరీ గోడ పెద్ద మోరిలో పడడంతో దగ్గరుండి తొలగించడం, ప్రమాదవశాత్తు ఎవరికి ఏమి జరగలేదు కావున భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు

ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు కృష్ణ,దోమ శ్రీశైలం, బ్యాగారి రాములు,టీచర్ వెంకటయ్య,యస్వంత్ పురపాలక శానిటేషన్ విభాగం వినోద్ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## ఆనంద్ గార్లకి ధన్యవాదములు తెలిపిన రాంపూర్ గ్రామస్తులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 30 వికారాబాద్ నియోజకవర్గం లోని మర్పల్లి మండలం రాంపూర్ గ్రామం ఇంతకు ముందు ఘనపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నప్పుడు ఆ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెయ్యాలని అసెంబ్లీలో గళం వినిపించి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చెయ్యటానికి కృషి చేసిన వికారాబాద్ జిల్లాతెరాస పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అందుకు సహకరించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈరోజు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కలిసిన మర్పల్లి మండలం రాంపూర్ గ్రామస్తులు ధన్యవాధాలు తెలియజేసారు...

## టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో

**– పరిగి హిందూ ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 పరిగి అధ్యక్షులుగా సోమ రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ముకుంద నాగేశ్వర్ కోశాధికారిగా మీదిగడ్డ శ్రీనివాస్ అధ్యక్షులుగా సిద్ధాంతి పార్థసారథి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువజన సంఘాలు పాల్గొన్నారు...

## ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ లో పురుడు పోసుకొని..

**– ప్రగతిశీల ఉద్యమాల తోరణం తో**




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30: 50 వసంతాలు పూర్తి చేసుకొని...కవాతులతో కదలి వస్తు...డప్పుల దరువులతో...మువ్వల సవ్వలతో....మహిళా కళాకారుల ఆటపాటలతో...ఎర్ర మందారాలై వికసిస్తూ...సామ్రాజ్యవాద నీలినీడలపై గర్జిస్తూ.. మత ఉన్మాదాన్ని తిరస్కరిస్తూ...పితృస్వామ్యాధిపత్యాన్ని సవాళ్లు చేస్తూ.. బానిస సంకెళ్లను తెంచుకొని... అలుపెరుగని పోరాటాలతో...సమూలమైన మార్పులు కోరుకుంటూ..సమానత్వానికై పోరుబాటలో పయనిస్తు.. ప్రగతిశీల మహిళా సంఘం (POW)ఏడవ రాష్ట్ర మహాసభలకు రానున్న వీర వనితలకు విప్లవ స్వాగతం సుస్వాగతం...

బి వై . గీత

ప్రగతిశీల మహిళా సంఘం

(POW)వికారాబాద్ జిల్లా కన్వీనర్

## రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దు : మంత్రి దామోదర రాజనర్సింహ.




తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ఆగస్టు 30: డెంగ్యూ పేరిట దోపిడీ ఎక్కువైందని, డైలీ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులకు హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దని స్పష్టం చేశారు. కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి డెంగీ దోడిపీని నియంత్రించాలని, పేషెంట్లు ఫిర్యాదు చేసేందుకు కూడా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అయ్యే హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.

## ఒక్క రైతు నష్ట పోవద్దు: ఎమ్మెల్యే

ఇది రైతుప్రభుత్వం ఒక్క రైతు నష్ట పోవద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. రైతుల రుణమాఫీ గురించి శుక్రవారం మద్నూర్ మండల వ్యవసాయ అధికారితో జుక్కల్ ఎమ్మెల్యే మాట్లాడారు. రుణమాఫీకి అర్హత ఉన్నా మాఫీ కానీ రైతుల వివరాలు సేకరించి సాంకేతిక పరమైనటువంటి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతుకు మాఫీ జరిగి తీరాలన్నారు.

## అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(ఆగస్టు 30): మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్లు పేషెంట్ కేర్ సిబ్బంది మరియు సెక్యూరిటీ గార్డులకు మూడు నెలల జీతం బకాయిలు మూడు సంవత్సరాల పిఎఫ్ ఇవ్వాలంటూ సమ్మె నోటీసును హాస్పిటల్ లో ఉన్న డ్యూటీ డాక్టరు డాక్టర్ తరుణ్ కి సమ్మె అందించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లేష్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా హాస్పటల్లో పనిచేస్తున్న వర్కర్స్ జీతాలు చెల్లించాలని, పీఎఫ్ డబ్బులు అకౌంట్లో జమ చేయాలని, హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు దృష్టికి తీసుకెళ్లామని డాక్టర్ ఏజెన్సీ కాంట్రాక్టర్ విటల్ నాయకుతో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారని, అయినా నేటికీ పరిష్కారం జరగలేదని ఈనెల 15 తారీకు వరకు జీతాలు,పీఎఫ్ డబ్బులు ఇస్తామని ఏజెన్సీ కాంట్రాక్టర్ విటల్ నాయక్ తెలిపారు. నేటి వరకు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించలేదు మూడు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు అకౌంట్ లో జమ చేయలేదని ఈ రెండు రోజులలో వెంటనే పరిష్కారం చేయకపోతే తేదీ 02.09.2024 సోమవారం రోజున వర్కర్స్ అందరూ విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ రెండు రోజులలో పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, శ్రీను, శ్రీదేవి,రేణమ్మ, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య**




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 30: ఎలాంటి షరతులు లేకుండా రైతంగానికి 2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీ ని అమలు చేయడం సంతోషకరమైనప్పటికీ, ప్రభుత్వం కొన్ని షరతులు విధించి డేట్ లైన్ పెట్టి రేషన్ కార్డు లింకు లు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సబాబు కాదన్నారు. రైతులు తీసుకున్న రుణాలను మొండి బకాయిలు, ప్రస్తుత బకాయిలను ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీని అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈసమావేశంలో రైతు సంఘం జనగామ జిల్లా నాయకులు బుట్రెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు ఎగుర్ల ఎల్లయ్య, మల్లేశం, రాములు, శ్రీధర్, శంకరయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామ గ్రామాన బీజేపీ సభ్యత్వ నమోదును పండగలా చేపడుదాం.

**– బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): గ్రామ గ్రామాన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగల చేపట్టాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు అధ్యక్షతన బీజేపీ సభ్యత్వం కోసం మండల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి మరియు శక్తి కేంద్రం ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు పాల్గొనగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమ్రాబాద్ మండల సభ్యత్వ ఇన్చార్జి మండికారి బాలాజీ మరియు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజులు ముఖ్య అతిథిలుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కావాలంటే సెప్టెంబర్ 5 నుండి మొదలు కాబోయే బీజేపీ సభ్యత్వంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఓ పండగలా జరపాలని కోరారు. ప్రపంచంలోనే అత్యధిక సంభ్యత్వం కలిగిన ఏకైక రాజకీయ పార్టీ బీజేపీ అని తెలిపారు. అమ్రాబాద్ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సభ్యత్వము అందించాలని బాలాజీ తెలిపారు. దేశం కోసం ధర్మ రక్షణ కోసం పార్టీ 11 సంవత్సరాల్లో చేసినటువంటి అభివృద్ధిని చేయబోయే పనులను వివరించి ఈ నల్ల మల్ల ప్రాంతంలో కాషాయ జెండాను ఎగరేసే విధంగా ప్రణాళికను రూపొందించి ముందుకు సాగాలని బాలాజీ కోరారు. ఈ సభ్యత్వ నమోదులో అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేయాలని బాలాజీ కార్యకర్తలకు మార్గానిర్దేశనం చేశారు. భారతరత్నాలు అటల్ బిహారీ వాజపాయ్ ,ఎల్కె అద్వానీలు బీజేపీనిపార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఎంతగానో కృషిచేసారని వారి కలలను నరేంద్రమోదీ సాకారం చేయడమే కాకుండా ప్రపంచంలో భారత్ ను అగ్ర పథాన నిలుపుతున్నారని బాలాజీ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఒక్క స్కాం లేకుండా అవినీతి రహిత భారత్ గా దేశాన్ని నిలిపిన గొప్ప ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారని అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉ ఒటుందని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ , కృష్ణా యాదవ్ ,కిసాన్ మోర్చా నాయకులు చంద్రయ్య గౌడ్ , గోలి శివ, పరమేశ్వర్ , రామకృష్ణ గౌడ్ , వల్వాయి డిజె రాజు , సత్యం , మహేష్ ,గోపాల్ ,మల్లేష్ , రాఖీ ,శంకర్ ,కుమార్ ఉగ్రు ,శివ , అనిల్ ,శాంతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి.

**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): పోలీసులు విధులతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కుటుంబాల ఆరోగ్య సేవలకు యూనిట్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైకార్డు రఘునాథ్ లు ప్రారంభించారు. డాక్టర్ మానస ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, బీపీని చెక్ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూజిల్లాలోని పోలీస్ శాఖలో పని చేస్తున్న సివిల్, ఏఆర్ విభాగంలో పని చేస్తున్న హోం గార్డులు, ఆఫీసర్లు, కానిస్టేబుళ్లు, ఎస్ఐ, సీఐ, ఆపై అన్ని రకాల హోదాల్లోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వీలుందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 1000 మంది పోలీస్ కుటుంబాలతోపాటు ఆరోగ్య సేవలు వినియోగించుకునే అవకాశాలను ఏర్పాటు చేసిన ఎస్పీని కలెక్టర్ అభినందించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పోలీసులు నిరంతరం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా శారీరకంగా, మానసికంగా ఎంతో ఒత్తిడిలో పని చేయాల్సి వస్తోందన్నారు. ఆరోగ్యం కూడా కాపాడుకుంటేనే వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుందన్నారు. జిల్లా పోలీసులకు ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. పోలీసులు తమ విధులతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి పోలీస్ ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ఒదంటుందని, అందుకు అనుగుణంగానే పోలీసుల కు ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి, అడిషనల్ ఎస్పి ఏఆర్ ఏఆర్ భరత్, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నరసింహులు, సీఐ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్లలో పౌర హక్కుల దినోత్సవం

బెజ్జంకి మండలం గుగ్గిళ్లలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల గ్రామానికి చెందిన జనగాం జిల్లా కార్మిక శాఖ అధికారి ర్యాకం కుమారస్వామి, ఆర్. ఐ సంతోష్ కుమార్, గ్రామ పౌరులు, గ్రామ పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు మండల్ మన్నెగూడ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ భ్యులు సదానంద రెడ్డి అన్న రు మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్ మల్లేష్ పటేల్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య సార్ మరియు అసెంబ్లీ కన్వీనర్ నర్సింహా అన్న జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ జిల్లా కార్యదర్శిలు రాజు మాజీ పూడూర్ మండల అధ్యక్షులు వెంకటన్న పూడూరు మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం మాణిక్యం సుభాన్ ఈ కార్యక్రమంలో మండల నాయకులు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

# సామూహిక పాదయాత్ర

**– అంజనాద్రి క్షేత్రం ట్రస్ట్ నిర్వాహకులు: పట్లోళ్ల కిషోర్ కుమార్**



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 30 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుండి శనివారం నాడు శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని సామూహిక పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అంజనాద్రి క్షేత్రం ట్రస్ట్ నిర్వాహకులు పట్లోళ్ల కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుండి నర్సింగ్ రావు పల్లి చౌరస్తా, జక్కాపూర్, మల్లూరు, అన్నారం, అన్నారం గేట్, కిష్టాపూర్, మీదుగా సామూహిక పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పిట్ల%శీ% మండలం చిన్న కొడుపగల్ గ్రామ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం వరకు సామూహిక మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. మన కుటుంబం, మన ఊరు, మన ప్రాంతం, మన దేశం, మన దేశాన్ని, దేశ సరిహద్దులను రక్షణ కల్పిస్తున్న మన సైనిక కుటుంబాలు బాగుండాలని సాక్షాత్తు శ్రీరామచంద్రుడే (అరణ్యవాసంలో) శివలింగాన్ని స్థాపించి అభిషేకం చేసిన మన రామలింగేశ్వర గుట్ట వాసుని దైవభక్తితో హరినామ స్మరణతో పాదయాత్ర చేపడుతున్నట్లు కిషోర్ కుమార్ తెలిపారు.

## ముదిరాజు వంశములో జన్మించిన ప్రతి ఒక్కరు రాజకీయ పార్టీలను పక్కన పెట్టండి.

**– ముదిరాజ్ కి సంబంధించిన జెండా ఎజెండా మనకు ఉందిగా.**

**– మన జెండా గురించి మన కులం గురించి మన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించండి.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 30: ముదిరాజుల జాతిపిత మహాత్మా గాంధీ లాగా మన కొరివి కృష్ణ స్వామి ముదిరాజు విగ్రహాలు ఏర్పాటు చేద్దాం.తెలుగురాష్ట్రాల్లో మొత్తం ఎన్ని విగ్రహాలు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉ న్నాం.ప్రతి ఊరిలో నువ్వే కథానాయకుడివి కావాలి నువ్వే లీడర్ కావాలి. ఒక్కసారి మన ఊరిలో జెండాగద్దె కడదాం ముదిరాజు విగ్రహం పెడదాం మార్పు ఎలా రాదో చూద్దాం.ప్రతి ఒక్కరు ఇప్పటినుండే నీ పేరు చివర ముదిరాజ్ ని రాసుకోండి. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవాళ్లు డాక్టర్లు లాయర్లు ఆఫీసర్లు పోలీసులు ఏ రంగంలో ఉన్న మీరందరూ పుట్టిన జాతి కోసం మీ పేరు చివర ముదిరాజ్ రాసుకోండి. ముదిరాజ్ జాతి కోసం ఒక్కరోజు పని చేద్దాం.మనం ఏర్పాటు చేసిన కులాలు బాగుపడ్డాయి మనమెందుకువెనుకబడుతున్నాము ఆలోచిద్దాం మారాలి మార్పు నీతో మొదలవ్వాలి.జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ ,మీ తోడేటి సత్యం ముదిరాజ్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ 9848073006.

## రాంగ్ సెట్ డ్రైవింగ్ లో పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సిలింగ్

**– ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం ఎలా అవుతున్నాయి, మరియు ట్రాఫిక్ వైలేషన్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, దానివల్ల మీకు ప్రమాదం మీ ఎదుటి వారికి ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించడం సులభం అవుతుందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన 20 వాహన యజమానులకు పాత పెండింగ్ చాలాన్స్ ఉన్న వాహనదారుల ద్వారా 12,935/- రూపాయలు కట్టించడం జరిగింది. వాహనాలపై పెండింగ్ చాలాన్ ఉన్న వాహనదారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు.

## తల్లిదండ్రుల కోల్పోయిన అనాధ పిల్లలకు పలువురు దాతలు సహాయాన్ని అందిస్తున్నారు.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 30: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల జేమ్ల తాండ తండాలో తల్లిదండ్రులను కోల్పోయిన,అనాధ పిల్లలకు పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు.దాతలు వారికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. శుక్రవారం నిజాంపేట మండలం చెందిన డాక్టర్.మోహన్ నాయక్ అనాధ పిల్లలకు పదివేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేశారు. వారికి మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయంపేట బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గూగుల్ శ్రీనివాస్ నాయక్,రామచంద్రనాయక్, రమేష్ నాయక్,ప్రకాష్ నాయక్, ధనరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే వార్నింగ్...



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ఆగస్టు 30: హైడ్రాకు కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వార్నింగ్ ఇచ్చారు. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. కూకట్‌పల్లి సున్నం చెరువు పరిసరాల్లోని పద్మావతి నగర్ వాసులకు హైడ్రా అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే స్థానికులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం భరోసా ఇస్తున్నారు. కూలీ పనులు చేసుకుని బతికే ఈ పేద ప్రజలపై హైడ్రా ప్రతాపం చూపిస్తే ఊరుకునేది లేదన్నారు. 40ఏళ్లుగా ఇక్కడే ఉంటున్న వాళ్లకి నోటీసులు ఇవ్వడం ఏంటని మాధవరం ప్రశ్నించారు. ఇప్పటికే కూకట్‌పల్లి చెరువులన్ని సర్వే చేసి కంచెలు కూడా వేశామని తెలిపారు. ఎవరైతే చెరువులు, నాలాల దగ్గర ఇల్లు కట్టుకున్నారో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలంటూ మాధవరం డిమాండ్ చేశారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మ్మెల్యే శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 పరిగి మండల పరిధిలోని ఖుదాన్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మధు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే శ్రీ కొప్పుల మహేష్ రెడ్డి, మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ ,మాజీ ఎంపీపీ అరవింద్ రావు , పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు , సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి , కౌన్సిలర్ రవి నాయకులు శ్రావణ్ కుమార్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ సస్పెండ్



తెలంగాణ కెరటం 30 ఆగస్టు నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి ప్రతినిధి నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ సస్పెండ్ కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం తాసిల్దార్ గా పనిచేసిన లక్ష్మణ్ అవినీతికి పాల్పడినట్లు గత 15 రోజుల గా రైతుల నుండి వచ్చిన ఫిర్యాదు తోపాటు స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కు రైతులు ఫిర్యాదు చేయడంతో సంబంధిత ఉన్నతాధికారులకు వెంటనే విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేయడంతో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ విచారణ జరిపిన అనంతరం అవినీతికి పాల్పడినట్లు ఋజువు కావడంతో నాగిరెడ్డిపేట తాసిల్దార్ లక్ష్మణ్ సస్పెండ్ చేస్తూ గురువారం ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉ త్తర్వులు జారి చేశారు.

## బిజేపి లో సభ్యత్వం నమోదు ప్రారంభం



తెలంగాణ కెరటం ఆగస్టు 30 కౌటాల : మండలం లోనీ స్థానిక ఆరే సంక్షేమ భవన్ లో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు నరులే వాను పటేల్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా జిల్లా అధికార ప్రతి నిధి సమీర్ గుప్తా పాల్గొన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మృత్యుంజై కవిరాజ్, జిల్లా కార్యదర్శి కుంచల సత్తయ్య, జిల్లా ఎస్టి మోర్చా ఉపాధ్యక్షుడు ఉరువాత్ బాజీరావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బండురావ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చౌదరి సునీల్, రాయిసిడం భీరావు మండల ఉపాధ్యక్షుడు ఆత్రం భూమయ్య, అదే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన గుండాల గ్రామస్తులు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 పరిగి దోమ మండల గుండాల గ్రామస్తులు బోయిన్ బాల్రాజ్ టిఆర్ఎస్ అధ్యక్షులు సోదరుని బోయిని దస్తయ్య యువ నాయకులు నూతన గృహప్రవేశ యజ్ఞము సత్యనారాయణ రథంలో పాల్గొన్న , విజయమ్మ దశరథ్ మంగమ్మ బాలరాజ్ సునీత దస్తయ్య కావేరి కేశవులు వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్టు బోయిని చెన్నయ్య రమేష్ నర్సింలు శ్రీనివాసు బారాజ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్లో ఉన్న కేసులపై సమీక్ష సమావేశం

**– ఈరోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.**




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్న కమిషనర్ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి. బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి. వినాయక చవితి, గణేష్ నిమజ్జనంగణేష్, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలి. వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలి.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకోవాలి, ప్రతిరోజు సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వాహనాల తనిఖీ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారించాలి, బ్లాక్ స్పోర్ట్స్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైనింగ్ బోర్డ్స్, స్టెడ్ లైట్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రాత్రి సమయాల్లో రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూడాలి. వినాయక చవితి/గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ మీటింగులు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల ఆర్గనైజర్లతో కూడా సంబంధిత ఎస్ఐలు సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాలు మరియు నిమజ్జన కార్యక్రమంలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సమన్వయంగా విధులు నిర్వహించాలి. వినాయక నిమజ్జనం చేసే చెరువు/ కుంటలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించాలని సూచించారు. పెండింగ్ కేసులను వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఒక వ్యక్తిపై షీట్ ఓపెన్ చేసేముందు అతని పూర్తి వివరాలు బయోడేటా బంధువుల వివరాలు ఇంట్రాగేషన్ రిపోర్ట్ తీసుకొని షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఈ డాటానే పరిశీలిస్తారు. దీని ప్రకారమే రివ్యూలు నిర్వహించడం జరుగుతుంది. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ రౌడి కేడి డిసి సీట్లను ప్రతి నెల రివ్యూ చేయాలని సంబంధిత ఏసీపీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. గంజాయి కేసులలో ఉన్న నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఓఈలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్లో, ప్రభుత్వ ప్రైవేటు మెడికల్ కళాశాల వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల మరియు సిబ్బంది సర్వీస్ కు సంబంధించిన పెండింగ్ ఉన్న అంశాలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఏఓ కు సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసిపి మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు/ సీఐలు/ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష యానం పై విద్యార్థులకు అవగాహన



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ ఆగస్టు 30 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ కృషి విజ్ఞాన గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటుచేసిన అంతరిక్ష యానం గురించి ఏర్పాటు చేసిన సెమినార్ కార్యక్రమంలో పాల్గొనీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన పిసిసి ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ గారు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు నైపుణ్యత పై అధ్యాపకులకు శిక్షణ.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 30:రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ ఎలక్ట్రికల్ అధ్యాపకులకు సబ్జెక్టు నైపుణ్యత పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా జిల్లాలోని రామాయంపేట,మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఎలక్ట్రికల్ విభాగం అధ్యాపకులుగా పనిచేస్తున్న లెక్చరర్లు హైదరాబాదులోని సన్నత్ నగర్ లో గల రేడియంట్ ఇన్స్టాప్ టెక్నాలజీలో ఐదు రోజుల పాటు శిక్షణ పొందనున్నారు.ఈ సందర్భంగా వారికి ఎలక్ట్రికల్ కు సంబంధించిన అధునాతన పరికరాలపై అవగాహన కల్పించారు. రేడియంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కోఆర్డినేటర్ ప్రదీప్, సబ్జెక్టు ఎక్స్పర్ట్ దినేష్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నారు. పలు అంశాలపై వారు అవగాహన కల్పించుకుంటున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన తో పాటు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించారు. సమాజంలో పెరిగిపోతున్న అధునాతన టెక్నాలజీకి అనుగుణంగా విద్యాబోధన ప్రాక్టికల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు అధ్యాపకులకు తెలియజేశారు.


## బిజెపి నాయకులు ఆడబిడ్డకు పుస్తె మెట్టెలు సాయం



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 30 మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రములో బైగరి యాదమ్మ శేకులు గార్ల కూతురు ప్రజ్వల పెళ్లికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి సహకారంతో పుస్త మట్టెలు అందచేయడం జరిగింది.పుస్త మట్టెలు అందచేసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల బిజెపి కార్యదర్శి సందగల్ల కృష్ణ పటేల్, ఖాజిపేట అంజనేయులు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బాల్ లింగం యాదవ్, వెల్మకాన్న బూత్ అధ్యక్షుడు వనమాల రాజు లు తదితరులు ఉన్నారు.

# రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 30: డెంగ్యూ పేరిట దోపిడీ ఎక్కువైందని, డైలీ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులకు హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గురువారం ఆయన హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దని స్పష్టం చేశారు. కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి డెంగీ దోడిపీని నియంత్రించాలని, పేషెంట్లు ఫిర్యాదు చేసేందుకు కూడా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధులు,డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అయ్యే హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు.


రూల్స్ బ్రేక్ చేస్తున్న ఏ హాస్పిటల్‌ను వదలొద్దు : మంత్రి దామోదర రాజనర్సింహ

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలని

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 దోమ మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వివిధ శాఖలకు సంబంధించి ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్ కు మరియు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నీయులు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా దోమ మండల అధ్యక్షులు మాలే విజయ్ కుమార్ రెడ్డి ఎంపీపీ రాఘవేందర్ రెడ్డి ఆహ్వానం పలకడం జరిగింది...



# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి పత్రాలు అందజేత.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 30: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన తిరుపల్లి మల్లారెడ్డి అనే వ్యక్తి వైద్యం కోసం రెండు లక్షల 50 వేల ఎల్ఓసి పత్రాలు మంజూరు కాగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమ్మరి రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటున్నా మల్లారెడ్డి వైద్యం కోసం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. రోహిత్ రావు సహకారంతో రెండు లక్షల 50వేల ఎల్ఓసి పత్రాలు మంజూరైనట్టు వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు.



# పాటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 30: వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన దేశభక్తి పాటల పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి శుక్రవారం బహుమతి ప్రధానం జరిగింది. పట్టణంలోని గట్టు తోట ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులను వార్డు కౌన్సిలర్ యాట కనకవ్వ యాదగిరి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనము నుండి పోటీ తత్వంతో ముందుకు సాగాలని అన్నారు. వార్డు ఆఫీసర్ రమేష్, మంజుల, అంజయ్య, మల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ అర్బన్ మరియు రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో... భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం మక్తల్ పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ అవగాహన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య గారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసేటటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో ప్రజలను మమేకమే విధంగా ఈ యొక్క సభ్యత కార్యక్రమాన్ని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ ప్రసన్న బలరాం రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ జిల్లా కార్యదర్శి కల్లూరు నాగప్ప, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవారింటి నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి అర్బన్ మరియు రూరల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, హనుమంతు నరేందర్ ,లింగం నరసింహ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బేతాళ స్వామి ఆలయ శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న జువ్వాడి సోదరులు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,30 : కోరుట్ల పట్టణంలోని యెకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సవంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదాన్ని జువ్వాడి బ్రదర్స్ కు అందజేశారు. అనంతరం భక్తుల విన్నపం మేరకు (ఎస్.డి.ఎఫ్) నిధులతో ఆలయ ప్రాంగణంలో వేయించిన నూతన బోర్ ను జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యెకీన్ పూర్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 రాఘవపూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి రాఘవాపూర్ సర్పంచ్ జగన్ పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి తదిరిలో పాల్గొన్నారు...

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మారుతి కిరణ్ భువనేటి





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 ఈరోజు శుభం కన్వెన్షన్ సెంటర్ హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం - 2024 బీజేపీ మోర్చలు మరియు సెల్స్ సంయుక్త కార్యశాల కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ తో కలసి పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది...

# కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: కామారెడ్డి జిల్లాలో వైరల్ ఫెవర్ కేసులు, డెంగ్యూ జ్వరం కేసుల సంఖ్య పెరుగుతున్నందున జిల్లా ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల గురించి ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను తిరిగి ఇన్ పేషంట్ గా అడ్మిట్ అయిన రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. జ్వరం కేసుల తీవ్రత దృష్ట్యా జిల్లా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి మరియు వైద్యులు సకాలంలో స్పందించాలి అని సూచించారు..ఆసుపత్రిలో గల మందుల కొరతను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగు ఏర్పాటు చేస్తాను అని తెలిపారు. వైద్యుల కొరత లేకుండా నియామక ప్రక్రియ చేపట్టాలి అని సూచించారు. జిల్లాలోని ఏయే మండలాల నుండి ఎక్కువ జ్వరం కేసులు వస్తున్నాయి అని ఆరా తీసి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ ని ఆదేశించారు. ఆసుపత్రిలో ఇన్ పేషంట్ గా అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న డెంగ్యూ పాజిటివ్ కేసులను ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఈ సీజన్లో వ్యాధులు అధికంగా ప్రభావం చూపుతాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఆసుపత్రిలో సానిటేషన్ మైంటైన్ చేస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ...గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలి. గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నారాయణపేట జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మండపాల నిర్వహకులకు జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. పోలీసుల అనుమతితో ఏక్కడైన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు, అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి, అలాగే అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి అనుమానం ఉన్న పోలీసులకు తెలుపాలి గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మరాదు అని ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని సూచించారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి గణేష్ నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెళ్లడం జరుగుతుంది అలా కాకుండా ప్రతి గణేష్ నిమజ్జనం చేసే సమయంలో తప్పక పెద్దవాళ్లు ఉండాలని వారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పి సూచించారు. మంటపల నిర్వాహకులు సలహాలు సూచనలు స్వీకరించడం జరిగిందని అందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు పూర్తిస్థాయి పోలీస్ వారి సహకారం ఉంటుందని అదేవిధంగా మంటపల నిర్వాహకులు జిల్లా పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, దస్రు నాయక్, రామ్ లాల్, ఎస్ఐ లు, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు "బక్రీ చెప్యాల" జిల్లా పరిషత్ హై స్కూల్ జంగపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఏఎస్ఐ ముజీబ్, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేందర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలోని లెండి ప్రాజెక్టును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 30 జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం నాడు మహారాష్ట్రలోని లెండి ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం ప్రారంభించిన లేండి ప్రాజెక్ట్ పనులు నత్తనడకగా సాగుతున్నాయని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రాజెక్టు పూర్తి అయితే జుక్కల్ నియోజకవర్గం లోని మదునూరు, జుక్కల్, బిచ్కుంద మండలాల్లో దాదాపు 22 నుండి 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టు నిర్మాణంపై చర్చలు జరుపుతుందని అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జడ సంకల్పంతో ఉన్నారని ఆయన అన్నారు. అంతర్రాష్ట్ర జల సమస్యల పరిష్కారం కోసం ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ప్రాజెక్టుకు కావలసిన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. 20 25 సంవత్సరానికి జూకల్ నియోజకవర్గానికి లేండి ప్రాజెక్టు నీళ్లు తీసుకువస్తామని ఆయన తెలిపారు.







## నూతన కింగ్స్ మంది ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన డి సి సి చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: కామారెడ్డి పట్టణంలో నూతన కింగ్స్ మంది ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన డి.సి.సి కైలాస్ శ్రీనివాస్ , కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిధిలో కింగ్స్ మంది ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ ను ప్రారంభించిన డిసిసి కైలాస్ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,అనంతరం హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది చైర్పర్సన్ మాట్లాడుతూ హెూటల్లో వచ్చే ప్రజలకు నాణ్యమైన ఫుడ్ అందించాలని కింగ్స్ యాజమానులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,మరియు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు....

## 16,వ వార్డులోని నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 కామారెడ్డి పట్టణంలోని 16,వ వార్డులోని నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,వార్డ్ కౌన్సిలర్, చాట్ల వంశీకృష్ణ, పంపరి లతా శ్రీనివాస్,పిడుగు మమతా సాయిబాబా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ల గ్రామంలో పౌరహక్కుల పై అవగాహన కార్యక్రమం



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి (ఆగష్టు 30) : మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో శుక్రవారం రోజున రెవిన్యూ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పౌరహక్కుల పై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జనగాం జిల్లా కార్మిక శాఖ అధికారి ర్యాకం కుమారస్వామి మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని, భారత దేశ పౌరునిగా ప్రతి వ్యక్తికి సమాజంలో అనేక బాధ్యతలు ఉంటాయని, దేశ సమగ్రతను, ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు ప్రతిపౌరుడు కృషిచేయాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య మాట్లాడుతూ సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వినియోగించిన సమాచారం అందించాలని, వ్యక్తిగత తగాదాలకు తావీయకుండా, సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని, లేదంటే పోలీసులను ఆశ్రయించాలని, కుల, మత భేదాలు లేకుండా జీవించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వంటి తదితర కేసుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జనగాం జిల్లా కార్మిక శాఖ అధికారి ర్యాకం కుమారస్వామి, రెవిన్యూ పరిశీలకులు సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, పంచాయితీ కార్యదర్శి వంశీధర్, కారోబార్ అశోక్, క్షేత్ర సహాయకులు రాజు, చెప్యాల సారయ్య గౌడ్, గుగ్గిళ్ల బాబు, ర్యాకం పోచయ్య, కొత్తూరి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ లోపల పనులు పూర్తి కావాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులు ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్ ల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, అండర్ డ్రెయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్ధీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనులకు సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి, ఎనుముల వేమారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మహ్మద్ అలీ షబ్బీర్ మిలాద్ ఉన్ నబీ ఏర్పాట్లను సమీక్షించారు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో కలిసి మిలాద్ ఉన్ నబీ ఏర్పాట్లను గురువారం సచివాలయంలో సమీక్షించారు. ఈ సమావేశం రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని గుర్తించింది, ఎందుకంటే మీలాద్-ఉన్-నబీ వేడుకలను పర్యవేక్షించడంలో ముఖ్యమంత్రి ఇంత చురుకైన పాత్ర పోషించడం ఇదే మొదటిసారి. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేంద్రరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ డాక్టర్ జితేంద్ర, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, వక్ఫ్ బోర్డు చైర్మన్‌లతో పాటు రాజకీయ, మత పెద్దలు పాల్గొన్నారు. సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ మరియు ఇతర ముస్లిం ప్రతినిధులు. రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలను సజావుగా, గౌరవప్రదంగా నిర్వహించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది...

## సోమశిలలో కాటేజిలను తాకిన వరద జలాలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని ప్రకృతి పర్యటక ప్రాంతం అయిన సోమశిలలో కృష్ణానది వరద జలాలు తెలంగాణ హరిత టూరిజం కాటేజ్ కింది వరకు వరద నీళ్లు వచ్చాయి. కృష్ణ తీరంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోలు, అమరగిరి ఘాట్ల నుంచి వరద నీరు ప్రవహిస్తుంది. రోజువారిగా పర్యాటకులతో సందడిగా నెలకొంటుంది. అధికారులు రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

## వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమం నిర్వహించిన పట్లోళ్ల సర్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 దోమ మండల్ గుండాల గ్రామ వాసులు పి సర్వేశ్వర్ రెడ్డి శివంచురెడ్డి బల్ల భీమసేనరెడ్డి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిర్వహిస్తున్న వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమం కంప్లీట్ నిర్వహించడం జరిగింది...

## వినాయక మండపం ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని 19వ వార్డులో వినాయక విగ్రహ మండపం ఏర్పాటు కోసం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రన్ వినాయక చవితి పండుగను పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మనం చేసే పని అభిఘ్నం కాకుండా విజయవంతంగా నెరవేరాలని వినాయకుడిని వేడుకోవాలని సూచించారు.

## పాత విశ్వనాథం మర్డర్ కేసు నందు నేరస్తులైన నలుగురు వ్యక్తులు రిమాండ్...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 30: మొన్న జరిగిన పాత విశ్వనాథం మర్డర్ కేసు నందు నేరస్తులైన లక్ష్మీబాయి, ఆమె అల్లుడు రాజశేఖర్, పోచయ్య మరియు జంగం శంకరప్ప అను నలుగురు వ్యక్తులను శుక్రవారం రోజు అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం నందు హాజరు పరిచి జైలుకు పంపనైనది.. ఈ కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేసి బాధ్యులైన వ్యక్తులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ చేసినట్టు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు...

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



తెలంగాణ కెరటం ఆగస్టు 30 కౌటాల : మండలం వీర్దండి గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్యక్రమంను నిర్వహించిన పంచాయతీ సెక్రటరీ రామ్టెంకి సురేష్. గ్రామంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రై డే నిర్వహణ లో భాగంగా ఇంటింటికి తిరిగి నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పెందోర్ మమత, కారోబరి గణపతి, ఆశ వర్కర్ అర్చన గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ నిమోది కార్యక్రమం పి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 30 భారతీయ జనతా పార్టీ మర్పల్లి మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు పి. రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఇట్టి కార్యక్రమానికి జిల్లా సభ్యత్వ ఇన్చార్జి వివేకనంద రెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా మహిళ కార్యదర్శి మహేశ్వరి మండల ప్రధాన కార్యదర్శులు ఎర్రోళ్ల లక్ష్మణ్ రాజేష్ శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గణేష్ ఓ బి సి మోర్చా అధ్యక్షుడు సుభాష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ కిసాన్ మోర్చాఅధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు మధుకర్ రాము శ్రీకాంత్ అమర్నాథ్ యాదవ్ రెడ్డి పాశం అంజన్న మాణిక్యం సంజీవులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



హుస్నాబాద్ ఆగస్టు 30 (తెలంగాణ కెరటం ప్రతినిధి) స్త్రీ శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి మహిళా సంఘాల అధ్యక్షులు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు చేపడతామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా, రాష్ట్రంలోని మహిళలు అందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లను మీకే అప్పగిస్తామని, అంగన్వాడీలు మహిళలకే ఉన్నాయని అన్నారు. బ్యాంక్ లింకేజి రుణాలు, వడ్డీలేని రుణాలు, మహిళా శక్తి రుణాలను పొంది ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాల మహిళలు వారి ఆనందాలను, అనుభూతులను పంచుకున్నారు. సెప్టెంబర్ 5 టీచర్స్ డే సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలలకు నాయకత్వం వహించి వివిధ రాజకీయ పార్టీల నేతలను తల్లిదండ్రులను పిలిచి టీచర్స్ కి ఘనంగా సన్మానం చేయాలని, గ్రామాల్లో ప్రైవేటు బస్సులు రాకుండా ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని 73 వేల మందికి విఓఏ లకు డ్రెస్ కోడ్ సాధ్యం కాకపోవచ్చని మొదటి దశలో గ్రామ సమైక్య అధ్యక్షులకు డ్రెస్ కోడ్ ఇప్పిస్తామని డబ్బులు స్వయంగా నేనే చెల్లిస్తానన్నారు. ప్రతి గ్రామైక్య సంఘం ఏదో ఒక స్కీం ఉపయోగించుకొని ఆర్థిక వృద్ధి సాధించాలన్నారు. మహిళా సంఘంలోని ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత సాధించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మరింత కేర్ తీసుకొని చదివించాలి అప్పుడే ప్రయోజనం అవుతుందన్నారు. నియోజకవర్గంలో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. మండల సమాఖ్యల ద్వారా యూనిట్లను నెలకొల్పుటకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఆర్టీసీకి అవసరమైన బస్సులు మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని, మొదటి దశలో 600 మండల మహిళా సమైక్యాల ద్వారా ఆరువందల బస్సులు కొనుగోలు చేయడానికి చర్చలు జరుగుతున్నాయన్నారు. మహిళా సంఘాల మహిళలు బస్సు యజమానులుగా మారిపోతున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 33 గ్రామాలకు స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేశామని, ఐకెపి మండల సమైక్య ద్వారా మూడు దశల్లో హుస్నాబాద్ లో ఈ స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నామని, స్టీల్ బ్యాంకు గ్రామ సమైక్యల ద్వారా చేస్తామని, గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకం లేకుండా చూడాలన్నారు. మహిళా రుణాల మంజూరుకు బ్యాంకులపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వ్యవసాయ ఆధారిత స్కీములు ప్రతి మహిళా ఉపయోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలోని 73 వేల మందికి విఓఏ లకు డ్రెస్ కోడ్ సాధ్యం కాకపోవచ్చని మొదటి దశలో గ్రామ సమైక్య అధ్యక్షులకు డ్రెస్ కోడ్ ఇప్పిస్తామని డబ్బులు స్వయంగా నేనే చెల్లిస్తానన్నారు. ప్రతి గ్రామైక్య సంఘం ఏదో ఒక స్కీం ఉపయోగించుకొని ఆర్థిక వృద్ధి సాధించాలన్నారు.మహిళా సంఘంలోని ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత సాధించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మరింత కేర్ తీసుకొని చదివించాలి అప్పుడే ప్రయోజనం అవుతుందన్నారు. ఆర్థికంగా ఎదిగి, ధైర్యంగా ముందుకువచ్చి గ్రామ అభివృద్ధిలో పాత్ర పోషించాలన్నారు. మహిళా సమైక్య గ్రామ సమైక్య భవనాలు నిర్మించడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఫిషరీస్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ప్రియాంక అలా, జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, ఆర్డీవో రాంమ్మూర్తి, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లా గ్రామీణభివృద్ది అధికారులు, మెప్మా పీడీ లు పాల్గొన్నారు.

## హైడ్రా నుంచి పేదలు నివసించే కాలనీలను మినహాయించాలి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30):చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబ్బు రికవరీ చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎం గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాదులోని హైడ్రా పనిని తాము స్వాగతిస్తున్నామని, అయితే పేద మధ్యతరగతి ప్రజల ఇండ్లను హైడ్రా నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను నమ్మి చెరువుల శిఖల్లో కట్టిన అపార్ట్మెంట్లు ఇండ్లు కొన్న పేదలు నష్టపోకుండా, సదరు వ్యాపారుల ఆస్తులు జప్తి చేసి బాధితులకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 30 : పోచారం మున్సిపాలిటీలోనే అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పోచారం మున్సిపల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్, అధ్యక్షతన సభ్యత్వ నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ ఇంచార్జ్ రాసాల నర్సింగ్ రావు హాజరై సభ్యత్వ నమోదు కార్యమానికి సంబంధించిన పలు విషయాలపై అవగాహనకల్పించారు. భారత దేశంలోనే అత్యధిక రాజకీయ పార్టీ సభ్యత్వం కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని అన్నారు. ప్రతి బూతులో కూడా 200లకు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చెయించాలని బూత్ అధ్యక్షులు మరియు కో ఆర్డినేటర్ తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేసేసారు, వచ్చె 6వ తేదిన ప్రతి బూత్ అధ్యక్షులు తమ తమ బూత్ లలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఇందుకు బిజెపి నాయకులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అచ్చిని నర్సిహ్మా, జిల్లా నాయకులు కనకాచారి, చంద్రిక రెడ్డి, సినియర్ నాయకులు కిషన్ నాయక్,గోంగళ్ళ బాలేష్, రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అజయ్ యాదవ్, మల్లేష్, ఉపాధ్యక్షులు,తౌర్యనాయక్,సత్యనారాయణ రెడ్డి, రెతీ వెంకటెష్, సాయి రాజ్, కార్యవర్గ సభ్యులు ఇటుకల శ్రీనివాస్, మోర్చా అధ్యక్షులు - కృష్ణ గౌడ్, సరిత, వివిధ మోర్చాల నాయకులు వెంకటేష్ నాయక్, పసుపులేటి బాబు,కవిత, గోరిగే శ్రినివాస్, బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,మరియు బిజెపి నాయకులు రుద్రల శ్రీనివాస్ గౌడ్, రాధ, పయ్యావుల వెంకటేశ్, మహేందర్ నాయక్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వినాయక నిమజ్జనం ఏర్పట్లపై సమీక్ష సమావేశం..

## – గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి
## – జిల్లా కలెక్టర్ గౌతం వివిధ శాఖలను ఆదేశించారు..





మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 30 (తెలంగాణ కెరటం) మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పై నిర్వహించిన సమన్వ సమావేశంలో అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, రాచకొండ డిసిపి కరుణాకర్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ లతో కలిసి జిల్లా కలెక్టరు గౌతం పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 17 చెరువులు ఉన్నాయని, వాటిలో వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లును పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవటంతో పాటు నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకొని అందుకు అవసరమైన రూట్లలో రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాల్సిందిగా ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలని ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఏర్పాట్లు చూడాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. వినాయక నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఇద్దరు మెడికల్ అఫీసర్లు, కింది స్థాయి సిబ్బందితో మెడికల్ బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు షిఫ్టుల వారిగా విధులు నిర్వహించేలా, అదే విధంగా అంబులెన్సును అందుబాటులో ఉండేలా, అత్యవసర సమయాలలో బయటకు వెళ్లే దారి క్లియర్ గా ఉండేలా చూడాలని కలెక్టరు మెడికల్ అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎమర్జెన్సి సందర్భంలో దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్తు శాఖ అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్లు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచడంతో పాటు వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎలక్ట్రిక్ డిపార్ట్ మెంట్ వారు అవసరమైన మేరకు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తూ, ప్రతి చెరువు దగ్గర లైన్ మెన్ ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు %శ్రీ% తీసుకోవాల్సిందిగా ట్రాఫిక్ అధికారులకు కలెక్టరు తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి వారు చెరువుల వద్ద పొల్యూషన్ లెవెల్స్ చెక్ చేస్తూ ఉండాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలు కొని నిమజ్జనం పూర్తయే వరకు అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మండపాలలో అనుకొకుండా అగ్నిప్రమాదం జరిగితే ఏవిధమైన నివారణ చర్యలు తీసుకోవాలనే అంశం పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ప్రతి నిమజ్జన చెరువులకు ఒక నోడల్ ఆఫీసర్ తో పాటు సంబంధిత శాఖల సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం తోపాటు అదనంగా కొన్ని క్రేన్లను సన్నద్ధం చేయాలన్నారు. శామీర్ పేట చెరువు దగ్గర అవసరమైన మొబైలు టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పోలీసు, ట్రాఫిక్, మత్స్య, వైద్య, అగ్నిమాపక, అర్ అండ్ బి, పొల్యూషన్, విద్యుత్తు, జలమండలి శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహాశీల్దార్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు పక్కాడ్బందీగా విధులు నిర్వర్తించాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలోజరుగుతున్న ఇంటింటి ఓటర్ లిస్టు సర్వే చేస్తున్న అధికారుల పనితీరును, ఇంటింటా జ్వరాల సర్వే చేస్తున్న అధికారుల పనితీరును, పారిశుద్ధం,పరిశుభ్రత పనులను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ శుక్రవారం రోజు ఆకస్మికంగా విచ్చేసి ముప్కాల్ గ్రామాన్ని సందర్శించి, అధికారుల పనితీరును స్వయంగా పరిశీలించారు గ్రామాలలో పిల్లలు, మహిళలు,వృద్ధులు, విష జ్వరాలకు గురవుతున్నారని, పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులపై, అంతేకాకుండా ఇంటింటి సర్వే చిత్తశుద్ధితో అన్ని శాఖల అధికారులు విధులు నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ముప్కాల్ మండల తహసిల్దార్ పి శ్రీకాంత్, ఎం.పీ.డీ.వో. మహమ్మద్ ముజాఫరుద్దీన్ లతో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ చర్చించి ఆదేశాలు జారీ చేశారు., ప్రజలు విష జ్వరాల బారిన గురికాకుండా చిత్తశుద్ధితో అధికారులు పకడ్బందీగా విధులు నిర్వర్తించి ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంట మండల, గ్రామ,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డెమోక్రాటిక్స్ టీచర్స్ ఫెడరేషన్ నూతన మండల శాఖ ఎన్నిక





తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 30 : బెజ్జంకి మండల కేంద్రంలో శుక్రవారం రోజున డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి వి ప్రవీణ్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బోనాల రాజేందర్ ల పర్యవేక్షణలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా పుల్లూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు గా ఐలేని రవీందర్ రెడ్డి, కె వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గా తప్పేట ఓదయ్య, కార్యదర్శులు గా సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, గాజుల మహేందర్, ఎండీ. మునీర్ అమ్మద్, సభ్యులు గా ఎన్. రాజమౌళి, టి. సుమలత లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# రామ్ రెడ్డి పేల్లి లో అధికారులతో కలిసి రుణమాఫీ పై ఇంటింటి సర్వే నిర్వహించిన ఎంపీ మల్లు రవి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పై నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో రెండు లక్షల రుణమాఫీ కానీ రైతుల వద్దకు వెళ్లి అధికారులతో కలిసి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రైతు రుణమాఫీ కాని వాళ్లు పేరు కూడా రాసుకుని వాళ్లకి రుణమాఫీ అయ్యే విధంగా అధికారులతో మాట్లాడారు. మీకు కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చే పథకాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు 10 లక్షల ప్రమాద బీమా మరియు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంటు మీకు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కోచ్కుల్ల రాజేష్ రెడ్డి మండల అగ్రికల్చర్ అధికారి మరియు ఆయా గ్రామాల కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన తిరుపతి రెడ్డి అనుచరులు







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రతినిధి 30 రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, కొడంగల్ ఇన్చార్జి %ూా% తిరుపతి రెడ్డి సహకారంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ ద్వారా, కోస్గి మండల్ సర్జక్షణపేట గ్రామానికి చెందిన, అచ్చు గట్ల రామకిష్టయ్య %=ూా% 100000 మరియు వందరెడ్ల ఇశ్వమ్మ %=ూా% 60000 రూపాయలు వారి చికిత్స కోసం గ్రామ మాజీ సర్పంచ్ హరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్ మరియు ముఖ్య నాయకులు అందించడం జరిగింది...

# సౌకర్యాలు ఉన్నప్పటికీ తాగునీటికి గండం....



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 30 సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రజా సమస్యలు రాకుండా ఉండడం కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.కానీ ప్రత్యేక అధికారులు ఇప్పటివరకు గ్రామాల్లో పర్యవేక్షణ చేసింది లేదు కానీ నిధుల విడుదలకు మాత్రం అటు వచ్చి ఇటు సంతకాలు చేసి మాత్రం వెళుతున్నారు,ప్రజలకు తాగునీటి సమస్యలు ఏర్పడవద్దని మంత్రి పొన్నం అధికారులను అదేశించినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి సమస్యలు అట్లాగే కొనసాగుతున్నాయి,నవాబుపేట గ్రామానికి గ్రామ పంచాయతీ పరిధిలో 2 రెండు మంచినీటి బావులు,గ్రామంలో ప్రస్తుతం 21 బోర్లు అందుబాటులో నడుస్తున్నప్పటికి గ్రామంలో ఇప్పటికీ ఎప్పుడు గ్రామ పంచాయతీ నల్లాలు వస్తున్నాయో తెలియడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గతంలో చాడ వెంకటరెడ్డి ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు గ్రామానికి 5 లక్షల 55 వేల ఏసీడిపి నిధుల మంజూరుతో బావి నిర్మాణం చేసినప్పటికీ కొద్ది సంవత్సరాలు మంచినీటి సరఫరా చేశారు. తరువాత గత ఐదు సంవత్సరాలుగా మంచినీటి బావిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ నిరుపయోగంగా ఉంటుంది.పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ,ఎంపిఓ దృష్టికి తీసుకెళ్లినా అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు.లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం మంచినీటి సరఫరాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఉన్నత స్థాయి అధికారులకు సూచించినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక మిషన్ భగీరథను కేసీఆర్ ప్రభుత్వం నిధుల కోసం,కాంట్రాక్టర్లు లబ్ధి పొందడం కోసమే ఏర్పాటు చేసుకున్న పథకం అని,అది తూతూ మంత్రమే అని ప్రజలు హాస్యం వెళ్ళిబుచ్చుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి...



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 30 చిన్నారులు, మహిళల ఆరోగ్య భద్రతకు జిల్లాలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని మహిళల సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మండలంలోని చిన్న మూల్కనూరులో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారని పేర్కొన్నారు. పుట్టిన పిల్లలకు తల్లులు సంవత్సరం కాలం తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా జీవిస్తారన్నారు. పౌష్టికాహారం పైన అవగాహన లేక మహిళల్లో రక్తహీనత ఏర్పడి శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లిపాల ద్వారా పిల్లలకు అలాగే తల్లులకు కూడా సరైన పోషకాలు అంది తల్లి, బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పైన నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలో సర్కారు ఆధునిక సదుపాయాలు కల్పిస్తుందని, ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆమె సూచించారు.జిల్లా వైద్యాధికారిని సుజాత మాట్లాడుతూ... గర్భిణీలు,బాలింతలు మహిళలందరూ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని,సీజనల్ గా వచ్చే వ్యాధుల పైన జాగ్రత్త వహించాలని వివరించారు.జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖలో పనిచేసే అన్ని శాఖలవారు వారి యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, సీడీపీవో శ్రీమతి,ఎంపీవో రాజశేఖర్ రెడ్డి,పల్లె దావఖన డాక్టర్ మాధురి,డిసిపిఓ శాంత, సంపత్,శ్రీలత,సఖి రేణుకా, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమిల,ప్రణీత అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు,ఆయాలు ఆశాలు, మహిళా గ్రూప్ కార్యకర్తలు గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ లో పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 30 చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి సోదరుడి కుమారుని రిసెప్షన్ వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరియు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కాంగ్రెస్ లీడర్లు నాయకులు పాల్గొనడం జరిగింది...

# నందివాడ పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: కన్ను చూపు పోయిన విద్యార్థి కి న్యాయం చేయాలి డిమాండ్ చేస్తున్నాం.భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ డిమాడ్.తాడ్వాయి మండలం నందివాడ ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి జయంతి సందర్భంగా ఉట్టి కార్యక్రమంలో జరిగిన సంఘటనలో చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చ బి వి యం డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా నందివాడ ఉన్నత పాఠశాల 6 తరగతి చదువుతున్న శరత్ అనే విద్యార్థికి గత వారం కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టబోయి కట్టే వచ్చి అతని కంటిలోకి వెళ్లడం జరిగింది. దీంతో అతని కంటి చూపు పోవడం అతనిని ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ తరలించారు.ఈ సందర్భంలో ఈ సంఘటన జరిగింది. భారతీయ విద్యార్థి మోర్చా బి వి యం సదరు పాఠశాలను సందర్శించి వివరాలను సేకరించడం జరిగింది. ఉన్నత అధికారుల నిర్లక్ష్యం ఉందని స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.ఈ విషయం జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసి కూడా చర్యలు తీసుకోకుండా వారికే సపోర్ట్ చేస్తున్నారు. ఆ పాఠశాలలో సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు సరైన సమయానికి పాఠశాలకు రాకపోవడం జిల్లా విద్యాశాఖ అధికారి రాజుగారు సపోర్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఘటన కారకులపై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చ డిమాండ్ చేస్తుంది. జిల్లా విద్యాశాఖ అధికారి విషయాన్ని కప్పిపుచ్చాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్య తీసుకోవాలని కలెక్టర్ గారికి కోరుతున్నాము..

# కల్వర్టు ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




తెలంగాణ కెరటం మంచిర్యాల జిల్లా ప్రతినిధి :మందమర్రి పాత బస్టాండ్ 21వ వార్డులో గల పోచమ్మ గుడి ముందు ఉన్న కల్వర్టు నిర్మాణం సరిగ్గా లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. రాత్రిపూట ప్రయాణించే వాహనాలు అదుపుతప్పి కాలువలో పడుతుండడం ,ప్రమాదకరంగా మారిన కల్వర్టు ని త్వరగా పూర్తి చేయాలని 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం రోజున మందమరి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆ కల్వర్టును చూసి త్వరితగతిన దీన్ని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమలరెడ్డి, 21వ వార్డ్ ఇంచార్జ్ జెమిల్ ఖాన్, బండి శంకర్, సట్ల సంతోష్, పారుపల్లి శివరామకృష్ణ,బత్తుల సతీష్ కుమార్, రాచర్ల గణేష్, రంజిత్ గౌడ్, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విమరణ సభలో పాల్గొన్న దోమ ఎంపీపీ రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30 దోమ మండల, బొంపల్లి వాస్తవ్యులు గౌరవనీయులు శ్రీ డాక్టర్ సత్తయ్య %ఖ%ప్రధానోపాధ్యాయులు సుల్తాన్పూర్ పాఠశాలలోఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...



# కాలి బూడిదైన కారు



తెలంగాణ కెరటం ఆగస్టు 30 చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్లో నివాసముండే వాసుదేవ చక్రవర్తి తన అత్తమ్మను కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో దింపి తిరిగి వస్తున్నాడు. ఈక్రమంలో సిర్పూర్ (టి) మండలం వేంపల్లి సమీపంలోని వైకుంఠ ధామం వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కారు పూర్తిగా కాలిపోయింది. కాగా వాసుదేవ్ చక్రవర్తి స్వల్ప గాయాలతో బయట పడ్డాడని స్థానికులు తెలిపారు.

## దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అర్ధమైన ఆపరేషన్






దుబ్బాక:ఆగస్టు30,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి లో మరో అరుదైన ఆపరేషన్ చేసిన వైద్యులు.సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి లో శుక్రవారం రోజున డాక్టర్" హేమరాజ్ సింగ్ ఆధ్వర్యంలో మరో అరుదైన ఆపరేషన్ చేసి మహిళ కడుపులో నుండి నాలుగు కిలోల ఫైబ్రాడ్ గడ్డ,తో పాటు. గర్భసంచిని తొలగించారు.దుబ్బాక పట్టణానికి చెందిన కంచర్ల లక్ష్మి మహిళా గత కొన్నిరోజులుగా కడుపునొప్పి తో బాధపడుతుండగా వైద్య పరీక్షల అనంతరం.శుక్రవారం మహిళకు ఆపరేషన్ చేసి గడ్డను తొలగించారు. ప్రస్తుతం మహిళా ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు హేమా రాజ్ సింగ్ తెలిపారు.ఇంత మంచి ఆపరేషన్ చేసిన డాక్టర్"హేమరాజ్ సింగ్ కు వైద్య సిబ్బందికి,పెషేంట్ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.వైద్యలను సిబ్బందిని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్" సాయికిరణ్ అభిందించారు.

## వైభవంగా బైరవ విగ్రహ ప్రతిష్ఠా



తెలంగాణ కెరటం,బచ్చన్నపేట,ఆగస్టు30: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ సేవ క్షేత్రాలలో ఒక్కటైన కోడూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో భైరవ విగ్రహ ప్రతిష్ట భైరవిగ్రహ దాత మాజీ ధర్మకర్త భీమ్ రెడ్డి మల్లారెడ్డి కవిత దంపతుల చేతుల మీదగా అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. అలాగే అదనపు అన్నసత్రము గదులలో పూర్ణహొమము ప్రత్యేక పూజలు మాజీ ధర్మకర్త భీమ్ రెడ్డి మల్లారెడ్డి కవిత దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి మల్లారెడ్డి కవిత దంపతులు మాట్లాడుతూ కోడూరు సిద్దేశ్వర స్వామి తమ పూర్వికులు నుండి తమ విలువలుగా కొలుస్తున్నామని అన్నారు తమ పూర్వికులు నుండి సిద్దేశ్వర స్వామికి పరమ భక్తులని తాము కూడా సిద్దేశ్వర స్వామి భక్తులమని తెలిపారు సిద్దేశ్వర స్వామి అభివృద్ధి కోసం అనేక విధాలకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త భింరెడ్డి మల్లారెడ్డి కవిత దంపతులు వారసులు కుమారుడు కోడలు శిరిష్ కుమార్ రెడ్డిరమ్య, అల్లడు కుమార్తె వెంటెశ్వర్ రెడ్డి సుష్మా, మనవరాలు అదిశ్రీ,శ్రేయేతి,నిదిషా,ఈవో చిందం వంశీ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మి కాంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జువ్వాడి నర్సింగరావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,30 : కోరుట్ల పట్టణంలోని రవీంద్ర రోడ్డు కాలనీకి చెందిన సబీనా బేగంకు అనారోగ్య సమస్య వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్న విషయం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి రాగానే ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలుపగా ఆయన తక్షణమే స్పందించి నిమ్స్ ఆస్పత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా కోరుతూ ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం 02 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సబీనా బేగం కుటుంబ సభ్యులైన పీర్ మమ్మద్ కు అందజేయడం జరిగింది. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సబినా బేగం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ నాయకురాలికి శుభాకాంక్షలు తెలిపిన కటుకం చంద్రశేఖర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,30 : ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేరళ రాష్ట్ర ఎన్.ఎస్.యూ.ఐ ఇంచార్జ్ భూస అనులేఖ జన్మదినం సందర్భంగా కొరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ శుక్రవారం కరీంనగర్ లోని ఆమె నివాసంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాల్కొండ మండల ప్రభుత్వ కార్యాలయాల్లో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అంకిత్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల ప్రజా పరిషత్ మరియు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఓటర్ లిస్టులు వార్డులు మర్జింగ్ లిస్టు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి , తహసిల్దార్ శ్రీధర్, ఎంపీ ఓ గంగామోన్ , పంచాయతీ కార్యదర్శులు మరియు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## నందమూరి బాలకృష్ణ 50 వసంతాల సినీ సంబరాలు



తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: షాద్ నగర్ నియోజకవర్గంలోని బుచ్చిగూడ రోడ్ శేషయ్య నగర్ కాలనిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫ్యాన్స్ అసోసియేషన్స్ సదుల నందు,బాలయ్య, కాకాని మోహన్ కృష్ణ చౌదరి ఇంకా చాలామంది అభిమానులలో పండుగ వాతావరణం నెలకొంది.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి'

తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 30 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నార్కెట్ పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో హాస్టల్ అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని హాస్టళ్ల వెల్ఫేర్ ఆఫీసర్లతో ఆయన సమీక్షించారు. ఈ మేరకు పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు

## శ్రీ సాయిరామ దేవాలయ హుండీల లెక్కింపు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,30 : దేవాదాయ పర్యవేక్షకులు యమ్.రాజమొగిలి పర్యవేక్షణలో శుక్రవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయ హుండిలను లెక్కింపు జరిపినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ మహామండపములో హుండిలను విప్పి లెక్కించగా రూ.5,09,726/- (అక్షరాల ఐదు లక్షల తొమ్మిది వేయిల ఎడు వందల ఇరవై ఆరు రూపాయలు), మిశ్రమ వెండి 01 కిలో 600 గ్రాములు, మిశ్రమ బంగారం 28 గ్రాములు సమకూరినట్లు తెలిపారు.

## 'గ్రామాలను అధికారులు పర్యటించాలి'




తెలంగాణ కెరటం :నారాయణాఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30 సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజకవర్గం గ్రామాలను అధికారులు పర్యటించాలని సీపీఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మాట్లాడుతూ.. సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసర్లు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి విజ్ఞప్తి




తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 30 : మండలం లోని వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు సైట్లో అప్లై చేసుకోవాలని బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి సూచించారు. రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని, పూర్తి వివరాల కోసం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి సమాచారం తెలుసుకోగలరని తెలిపారు. గణేశుడిని/ వినాయకుని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు 1. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి. 2. కరెంట్ కనెక్షన్ కోసం డీడీ అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. 3. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. 4. డీజే లకు అనుమతి లేదు. 5. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి. 6. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు. 7. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలి. 8. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. 9. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. 10. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో భిన్నత్వంలో, ఏకత్వం లాగా పండుగ జరుపుకోవాలని, మండప నిర్వాహకులు పైన తెలిపిన లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని ఎస్ఐ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్ట్ ఆస్కా రాజు ను పరామర్శించిన జర్నలిస్టులు యాదగిరి, మహేందర్

దుబ్బాక: ఆగస్టు30, (తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల దిశ పత్రిక జర్నలిస్ట్ ఆస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టు మిత్రులు యాదగిరి, మహేందర్ శుక్రవారం రోజున రాజును పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకొని మనోధైర్యన్ని కల్పించారు.



## పెనుకుల తిరుపతిని పరామర్శించిన రాష్ట్ర కళాకారుల వేదిక సభ్యులు..




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్ట 30 కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన రంగస్థల కళాకారులు,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి నాయనమ్మ పెనుకుల ఓదేవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కళాకారులు పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బొల్లా కొమురెల్లి మాట్లాడుతూ మృతురాలు ఓదవ్వ 90సంవత్సరాలు బతకడం సంతోషించదగ్గ విషయం అన్నారు.కళాకారులు సమాజ భివృద్ధికి పాటుపడతారని,నాటికలలు మరుగున పడిపోకుండా నేటి తరానికి వివరించడం జరుగుతుందని చెప్పారు.కళాకారుల ఐక్యవేదిక ద్వారా సంఘంలోని ప్రతి కళాకారుల పట్ల అంకితభావంతో పనిచేయడం జరుగుతుందని వివరించారు.సంఘంలోని కళాకారులకు ఏ ఆపద కలిగిన,శుభం జరిగిన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు చెబుతామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,రాష్ట్ర కోశాధికారి తాళ్లపల్లి సంపత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి,రాష్ట్ర సహాయ కార్యదర్శి అన్నాడి మల్లారెడ్డి, జిల్లా నాయకులు పడాల సత్తన్న, కలువల చంద్రారెడ్డి, నర్సింగోజు రవీంద్ర చారి,దుడ్డేల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



దుబ్బాక:ఆగస్టు30,(తెలంగాణ కెరటం) చేసిన అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో జీవితం మీద విరక్తి చెందిన యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై వి.గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక రెండు పడక గదుల గృహ సముదాయంలో తుమ్మ రాజలింగం అనే వ్యక్తి బీడీ ప్యాకింగ్ చేస్తూ భార్య, కుమారుడు తుమ్మ నవీన్ (25)తో జీవనం కొనసాగిస్తున్నాడు. కుమారుడు నవీన్ కు నాలుగు సంవత్సరాల క్రితం ఒక అమ్మాయితో వివాహం జరిగింది. అనంతరం నవీన్ కొంతకాలం వివిధ పనులు చేసినప్పటికీ సరైన ఆదాయం లభించలేదు.సరైన ఉపాధి లేకపోవడంతో అప్పులు చేశాడు. దాంతో ఒకవైపు చేసిన అప్పులు తీర్చలేక, మరోవైపు పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలోకి వెళ్లి జీవితం మీద విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు ఎంతగా పిలిచినా గది తలుపులు తీయకపోవడంతో, స్థానికుల సహాయంతో గది తలుపులను తెరవగా ఉరి వేసుకుని మృతి చెందిన స్థితిలో నవీన్ కనిపించాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, అక్కడికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.మృతుని తండ్రి రాజలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పదవి విరమణ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు ఘనంగా సన్మానం



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 30 : పోచారం అన్నోజిగూడ లోని తులిప్స్ హొటల్లో పోచారం మున్సిపల్ కమిషనర్ పి వేమన రెడ్డి, పదవి విరమణ సన్మాన మహొత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో గత 31 సంవత్సరాలుగా ఉద్యోగరీతిలో ఉంటూ అంకిత భావంతో పనిచేసి సేవలను అందించి అందరి మన్ననలు పొందిన వ్యక్తి పి వేమన రెడ్డి, పోచారం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ పదవి నుండి విరమణ శుభ సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి వేమన రెడ్డి దంపతులు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వారి కుటుంబ సభ్యులతో జీవితం సంతోషంగా గడపాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బంధువులు, స్నేహితులు, ఘట్కేసర్, పోచారం,ఇరు మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి రమేష్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30 : నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రమేష్ తనిఖీ చేశారు పి హెచ్ సి లో జరుగుతున్న సేవలను పరిశీలించారు అదేవిధంగా సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని చౌట్ పల్లి పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుప్రియకు వివరించారు అదేవిధంగా రికార్డులను పరిశీలించి తదుపరి ఆగస్టు నెలలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ మలేరియా అధికారి సాయి వైద్య సిబ్బంది ఉన్నారు

## క్రీడ స్థలాలు లేని ప్రైవేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలి




దుబ్బాక:ఆగస్టు30,(తెలంగాణ కెరటం) ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్రీడ స్థలాలు లేకుండ, నియమ నిబంధనలు విరుద్ధంగా పాటిస్తున్న దుబ్బాక ప్రవేట్ విద్యా సంస్థల మీదా చర్య తీసుకోవాలి అని, శుక్రవారం రోజున దుబ్బాక ఎంఈఓ ఆఫీస్ లో తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం లో సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని సిద్ధిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామీ.ప్రవేట్ విద్యా సంస్థల మీదా సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనాలు పాటించ కుండా కొనసాగుతున్న పాఠశాలపై చర్య తిసుకోవాలన్నారు.ఒక వెల చర్యాలు తీసుకొని పక్షంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరగుతుంది అలాగే మరియు , ప్రవేట్ విద్యా సంస్థల,ముందు నిరసన కార్యక్రమాలు, ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుంది అని సిద్ధిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామీ అన్నారు. ఈ కార్యక్రమంలో అమోస్ మరియు తెలంగాణ జనసమితి నాయకులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సేవలు అమోఘం.

-ప్రతి ఉద్యోగుకి పదవి విరమణ తప్పనిసరి.
-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.



తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: ఆగస్టు 30 ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఉద్యోగానికే విరమణ కానీ ప్రజాసేవ చేయడానికి విరమణ ఉండదని ఎల్లప్పుడూ సేవ కార్యక్రమాలు చేయవచ్చని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోలు మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పి. శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ పదవీ విరమణ అభినందన సభను ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ ఉద్యోగులలో అందరికంటే ఉపాధ్యాయ వృత్తికే ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయుల చేతనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలంపోటు తప్పదన్నారు. గ్రామస్థాయి వార్డు సభ్యుల నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు చిన్న క్లర్క్, అటెండర్ స్థాయి నుంచి అత్యున్నత పదవులు అయిన ఐఏఎస్, ఐపీఎస్ పదవుల వరకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల చేత విద్యనభ్యసించినవారేన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ వినయం జీవితంలో ఉన్నతంగా బతికే స్థాయి విలువలు అన్నీ కూడా ఉపాధ్యాయుల నేర్పిస్తారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో పి. శ్రీనివాస్ రెడ్డి ఎంతో అన్యోన్యతగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహశీలిగా ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు. తన పదవి కాలంలో ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులు చేశారు. ఉద్యోగులకు బదిలీలు, పదవి విరమణలు తప్పనిసరిగా ఉంటాయని వారి శేషా జీవితాన్ని సమాజ నిర్మాణం కోసం సమయానికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన సేవలను గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన సేవలను ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ కళాకారుడు శివయ్య మృతి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 30 : సీనియర్ ఒగ్గు కథ కళాకారుడు కదారి శివయ్య (70) అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఆయన స్వగృహంలో శుక్రవారం తుది శ్వాస విడిచారు. జనగామ, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రాంతాలలో అనేక మందికి ఒగ్గు కథలు నేర్పించి కళాకారులుగా తీర్చిదిద్దారు. ఒగ్గు కళలకు వన్నె తెచ్చిన సీనియర్ ఒగ్గు కళాకారుడు శివయ్య మృతి చెందడం పట్ల పలువురు రాజకీయ నాయకులు, కురుమ కులస్తులు, ఒగ్గు కళాకారులు సంతాపం ప్రకటించారు. అనంతరం నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు.

## శాబ్దిపూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రవళి పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్, ఏ ఎన్ ఎమ్స్, వనిత మరియు సుజాత. ఆశ వర్కర్, సునీత. ఎల్ టి దావీద్. డాక్టర్ రవళి గారు మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు రాకుండా ఉండడానికి కావలసిన జాగ్రత్తలు చెప్పారు . దీనిలో భాగంగా గ్రామ పంచాయితీ సెక్రెటరీ లింగం కారాబర్ నర్సాగౌడ్ మరియు కుంట రవి రామా గౌడ్ హరీష్ రెడ్డి ప్రసాద్ గౌడ్ రమేష్ గౌడ్ దుబ్బాక రవి సిద్ధ గౌడ్ కుంట శ్రీనివాస్ స్వామి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొని క్యాంపును విజయవంతం చేశారు.

# చినుకు పడితే రోడ్డంతా చిత్తడే.

- ప్రయాణికులు. రైతుల నరకయాతన.
- నిధులు మంజూరు వచ్చిన ముందుకు సాగని పనులు.
- పట్టించుకోని అధికారులు. నాయకులు
- కలగా మిగిలిన రాయపోల్ తిరుమలాపూర్ రోడ్
- రోడ్డు మరమ్మత్ చేయాలని స్థానికుల డిమాండ్.






తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి: ఆగస్టు 30 చినుకు పడితే ఆ రోడ్డుపై పోవాలంటే ప్రయాణికులు రైతులు ఎక్కుతున్నారు. గతంలో ఈ రోడ్డుపై వచ్చిన నాయకులు కూడా నడవాలంటే ఎంతో కష్టంగా వచ్చి రోడ్డు మరమత్తు పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు మరమతుకు నిధులు కేటాయించారు. రోడ్డుకు సంబంధించిన మూడు కాల్వట్లు నిర్మించారు. అయితే ఈ రోడ్డు మరమ్మతు కోసం ఎన్నో సంవత్సరం నుంచి ప్రయాణికులు రైతులు ప్రతి ఎమ్మెల్యేకు. ఎంపీకి విజ్ఞప్తి చేసిన ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసినట్లు జీవో రావడంతో అప్పటి సీఎం కేసీఆర్ కు క్షీరాభిషేకం చేశారు. రోడ్డు మరమాతకు నీళ్లు మంజూరు కావడంతో ఆ ప్రాంత ప్రయాణికులు రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కానీ నాటి నుంచి నేటి వరకు రోడ్డు మరవదు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు అరుదుపై వెళ్లాలంటే ప్రయాణికులు రైతులు అనేక అవస్థలు పడ్డారు. రాయపోల్ పెద్దమ్మ దేవాలయం నుంచి తిరుమలాపూర్ వరకు ఐదు కిలోమీటర్ల పొడవునా వస్తవస్తంగా ఉన్న రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కానీ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై వెళ్లాలంటే నరకయాతన అనుభవించారు. ఈ విషయంపై గతంలో పంచాయతీరాజ్ అధికారులకు గ్రామస్తులు ప్రయాణికులు విన్నపాలు వినిపించినప్పటికీ వారు కూడా పట్టించుకోకపోవడంతో రైతులు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు అధికారులు ఇటు నాయకులు మరమతుకోసం పట్టించుకోకపోవడంతో రైతులు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మరవద్దు పూర్తి జరిగితే ఐదు గ్రామాలకు ఎంతో మేలు జరుగుతున్నదనీ ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి పెద్దమ్మ ఆలయం నుంచి తిరుమలాపూర్ వరకు బిటి రోడ్డు వేసి తమ సమస్యలను తీర్చాలని అటు ప్రయాణికులు రైతులు కోరుతున్నారు.

# ఘనంగా మాంకాలమ్మ బండ్ల బోనాలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 30: చేర్యాల మాంకాలమ్మ బండ్ల బోనాల పండుగ శుక్రవారం ఘనంగా జరిగింది. పట్టణంలో ఆనవాయితీగా వస్తున్న ప్రకారం స్థానిక పెద్దమ్మ గడ్డ వద్దగల మాంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. పట్టణంలోని అన్ని వీధుల గుండా ఎడ్ల బండ్లు తిరుగుతూ అమ్మవారి దేవాలయానికి చేరుకొని దేవాలయం చుట్టూ తిరిగిన బండ్ల బోనాలు ప్రజలను భక్తి పారవశ్యంలో నింపాయి. బండ్ల బోనాల కార్యక్రమంలో ప్రధాన ఘట్టమైన దావు పట్టే కార్యక్రమాన్ని కాటం రవీందర్ ఎన్నడూ లేని విధంగా నిర్వర్తించారు. అనంతరం భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఇలాంటి అపూర్వమైన ఘట్టం తరతరాలుగా రావడం ఎంతో ఆనందంగా ఉందని పుర ప్రముఖులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ప్రముఖులు వల్ల ప్రగడ ఉపేందర్ రావు, గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ, రాజేశ్వరరావు, వల్లప్రగడ సత్యానంద్, మాజీ సర్పంచులు ముస్త్యాల అరుణ బాల నర్సయ్య, ఔషర్ల యాదయ్య, మాజీ ఎంపీపీ, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీధర్, కృష్ణాజి రావు, కౌన్సిలర్లు మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీష్, ముస్త్యాల తారా యాదగిరి, సురేష్ తో పాటు నాయకులు దాసరి కళావతి, పుర్మా ఆగం రెడ్డి, దాసరి శ్రీకాంత్ పట్టణ ప్రముఖులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడిపంటలతో రైతులకు మేలు జరగాలి



హుస్నాబాద్, ఆగస్టు 30 (తెలంగాణ కెరటం ప్రతినిధి) హుస్నాబాద్ నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రైతులకు మేలు జరగాలని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని వేడుకొన్నానని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని సకుటుంబం సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో మొక్కుకున్న మాట ప్రకారం ధర్మపత్ని షమిత, కుమారుడు ఇంద్రనీల్ తో కలిసి అమ్మవారికి రూ. లక్షా యాభై వేలతో తయారు చేయించిన వెండి హారాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం వారిని దేవస్థాన కమిటీ ఛైర్మెన్ తోపాటు కమిటీ సభ్యులు ఘనంగా మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ దంపతులు, కుమారుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వెంట భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ ప్రజాప్రతినిధుల తోపాటు స్థానిక మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేసిన ముగ్గురు సైబర్ వ్యక్తుల అరెస్ట్

– సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి. 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణమే కాల్ చేయండి. ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని నమ్మించి మోసం ముగ్గురి సైబర్ నిందితులను అరెస్టు చేసిన సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి నిందితుని వివరాలు 1 కడవెర్గు రామకృష్ణ తండ్రి కృష్ణమూర్తి, వయస్సు 51 సంవత్సరాలు, ప్రగతి నగర్ కాలనీ, హయత్ నగర్ రంగారెడ్డి జిల్లా. 2 గంగాధర అభిషేక్ తండ్రి సురేష్, వయస్సు 25 సంవత్సరములు, న్యూ నాగోల్, రంగారెడ్డి జిల్లా. 3 జీడిగాం ఉమాకాంత్ తండ్రి విజయ శంకర్, వయస్సు 24 సంవత్సరాలు, మారుతీ నగర్ కొత్తపేట, రంగారెడ్డి జిల్లా. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, కేసు వివరాలు తెలియపరుస్తూ, పై ముగ్గురు సైబర్ నిందితులు బెజ్జంకి గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ కు వాట్సాప్ లో ఒక లింక్ పంపించి ఇందులో పెట్టుబడి పెడితే ఆన్లైన్ ట్రేడింగ్ లో ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని చెప్పగానే అది నమ్మిన బాధితుడు ఆన్లైన్ ద్వారా, మరియు గూగుల్ పే ఫోన్ పే ద్వారా పది రోజులలో 13,12,017/- లక్షల రూపాయలు పంపించాడు. తదుపరి పై నిందితులకు ఫోన్ చేయగా సెల్ స్విచ్ ఆఫ్ చేసినారు. మళ్లీ కాంటాక్ట్ రానందున నమ్మించి మోసం చేసినారని అనుమానంతో జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు తెలిపి పై ముగ్గురు సైబర్ నిందితులపై సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో బాధితుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నవెాదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ద్వారా పై ముగ్గురు నిందితులను హైదరాబాద్ హబ్సిగూడ వద్ద అదుపులోకి తీసుకొని పై జరిగిన ట్రేడింగ్ మోసం గురించి విచారించి పై నిందితుల వద్ద నుండి 50 వేల రూపాయలు రికవరీ చేసి, అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించిన సిద్దిపేట సైబర్ సెల్ ఏసీపీ శ్రీనివాస్. లోన్ యాప్,, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండని తెలిపారు. పార్ట్ టైం జాబ్, కాగజినెంట్ బ్యాక్ డోర్ జాబ్స్ పై సైబర్ నేరాలు జరిగాయి. సైబర్ నేరగాళ్లు ఆశ, భయంఅనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. ప్రజలు నిరుద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, వ్యాపారస్తులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అప్రమత్తతే ఆయుధమని ఏసిపి సూచించారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 30): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ లో భాగంగా రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణకు మేరకు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. కాంగ్రెస్ ప్రజా , రైతు,ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది కానీ రేషన్ కార్డు లేని వారు, పేర్లు తప్పుగా ఉన్న వారికి రుణమాఫీ కాలేదు అందుకోసమని వ్యవసాయ శాఖ అధికారులను సర్వే నిర్వహించమని చెప్పడం జరిగిందని. రైతుల ఎవరు కూడా అధర్య పడకూడదని ప్రతి ఒక్కరికి రుణమాఫీ అవుతుందని వారు చెప్పారు, అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం లోని రైతు వేదికలో రైతుల నుంచి ఫిర్యాదులు సేకరించారు. డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి నరేష్ కుమార్ చేపట్టారు ఈ కార్యక్రమాన్ని సందర్శించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు మెరుగు వేణుగోపాల్, ఏ ఈ ఓ లు పవన్ కుమార్, ప్రశాంత్, చందన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కార్మికులు రెగ్యులరైజ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు తలమానికమైన సింగరేణిపై దృష్టి పెట్టింది. సింగరేణి ద్వారా హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. సింగరేణిలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సింగరేణిలో పని చేసే బదిలీ వర్కర్లకు యాజమాన్యం గుడ్ న్యూస్ వినిపించింది. సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లు(శాశ్వత ఉద్యోగులు)గా క్రమబద్ధీకరిస్తున్నట్టు సంస్థ ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి ఏడాదిలో 190 రోజులు భూగర్భ గనుల్లో, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు ఒకటి నుంచి వీరిని జనరల్ మజ్దూర్‌లుగా గుర్తించబోతున్నట్లు బలరాం స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. కార్మికులంతా క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నామని బలరామ్ తెలిపారు. ఇదిలా ఉంటే.. ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు సింగరేణి సంస్థ నిధులను ఖర్చుచేయనున్నారు. ఈ సంస్థ ద్వారా డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్టుకు(డీఎంఎఫ్‌టీ) సమకూరిన నిధులను వినియోగించనున్నారు. నెలకు రూ.13 కోట్లను సింగరేణి సంస్థ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమచేయనుంది. రాష్ట్రంలోని 26,287 స్కూళ్లకు నెలకు రూ.13.61 కోట్లు కానుండగా, 10 నెలలకు రూ.136.10 కోట్లు ఖర్చుచేస్తారు. తాజాగా మూడు నెలలకు సంబంధించి రూ.40.83 కోట్లను విడుదల చేయాలని మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టరేట్ అధికారులు సింగరేణి సంస్థ సీఎండీకి లేఖ రాశారు. డీఎంఎఫ్‌టీ నిధులను మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఖర్చుచేయాల్సి ఉండగా, నిబంధనలను అతిక్రమించి సర్కారు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చుచేస్తుంది.

# ఆటోను ఢీ కొట్టిన బొలెరో వాహనం :ఒకరు మృతి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: కామారెడ్డి జిల్లా నసురుల్లా బాద్ – వర్ని ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.. నసురుల్లాబాద్ ఏఎస్ఐ పటేల్ వెంకట్ రావు తెలిపిన వివరాల మేరకు%ా% నాందేడ్ జిల్లా విష్ణుపూరి కి చెందిన వారు బాన్సువాడ కు ఓ శుభాకార్యక్రమంలో పాల్గొనేందుకు ఆటోలో వస్తుండగా పిట్లం నుంచి మేకల లోడ్‌తో బోధన్ వైపు వెల్లుతున్న బొలెరో వాహనం ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో వస్తున్న ఫాంచాలి ఉష (35) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. ఆటోలో ఉన్న మరో నలుగురికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. నాందేడ్ కు చెందిన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సెప్టెంబర్ లో బ్యాంకులకు 15 రోజుల పాటు సెలవులు

సెప్టెంబర్ నెలలో బ్యాంకులకు భారీగా సెలవులు ఉన్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ అంశాల ఆధారంగా సెలవులు ఉంటాయి. అయితే.. సెప్టెంబర్ 7న వినాయక చవితి, 16న ఈద్ ఏ మిలాద్ సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకూ సెలవులు ఉన్నాయి. మరోవైపు 1, 8, 15, 22, 29 న ఆదివారాలు కారణంగా సెలవు. కాగా, 14, 28 న రెండు, నాలుగు శనివారాల కారణంగా సెలవు. దేశవ్యాప్తంగా వీటన్నింటితో కలిపి సెప్టెంబర్ నెలలో 15 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవు.

# పద్మశాలి సామాజికవర్గ సంక్షేమానికి కృషి చేస్తా



సిద్ధిపేట : పద్మశాలి సామాజిక వర్గ సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పద్మశాలి నగర్ లో రూ.45 లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూం కు శంకు స్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్, రీడింగ్ రూం నిర్మాణాన్ని త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. నేతన్న బంధు కు సంబంధించి రూ.30 కోట్లు నేతన్న బకాయిలు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 1 ద్వారా నేతన్న ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి పాఠశాలకు తదితర అవసరాలకు వినియోగించుకుంటామని అన్నారు. హుస్నాబాద్‌లో టెక్స్ టెల్‌హుస్నాబాద్ లో హాండ్లూమ్ అండ్ టెక్స్ టెల్స్ తదితర [redacted] షెడ్ల నిర్మాణం, మగ్గాలు చేనేత వర్గానికి సంబంధించి ఆర్థికంగా ఎదగడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు.

# ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగుతున్నారా?



స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, ఖాళీ కడుపుతో అలోవెరా జ్యూస్ తాగడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు.మధుమేహం బాధితులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కలబందలో సహజంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే యాంటీ డయాబెటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గించడమేకాక మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఈ జ్యూస్ తాగేముంపు డాక్టర్‌ను సంప్రదించడం మేలు. అలోవెరాలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి, మొటిమలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద రసం తాగితే.. చర్మాన్ని మృదువుగా తాజాగా చేయడంతోపాటు మెరుపునూ అందిస్తుంది. కురులను బలంగా మారుస్తుంది... మృదుత్వాన్నీ ఇస్తుంది. ప్రతి రోజూ పరగడపుడన కలబంద రసం తాగితే కురులు ఒత్తుగా పెరుగుతాయి. కొంతమందికి అలోవెరా జ్యూస్ కడుపులో మంట, అతిసారం వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు అలోవెరా జ్యూస్ తాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

అలోవెరా జ్యూస్ జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. ఇది గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలోవెరా జ్యూస్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి.జీవక్రియ రేటును పెంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలోవెరా లో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జలుబు, జ్వరాలు వంటి సమస్యలను తగ్గిస్తుంది.

అలోవెరాలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తాయి. అలోవెరా జ్యూస్ రక్తంలో చక్కెర

# అబార్షన్ తర్వాత మళ్లీ కోలుకోవాలంటే



ప్రతి అమ్మాయికీ మాతృత్వ భావన ప్రత్యేకమైనది. అయితే అందరు ఆడపిల్లలు తల్లులు కావాలని కోరుకోరు. ముఖ్యంగా నేటి తరం యువతులు చాలా మంది కెరీర్ తొలినాళ్లలో పిల్లలను కోరుకోవడం లేదు. వారు జీవితంలో స్థిరపడాలని, వారి స్వంత జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో త్వరగా తల్లి అవడానికి ఇష్టపడటం లేదు. కొన్నిసార్లు గర్భస్రావం స్వచ్ఛందంగా, కొన్నిసార్లు పరిస్థితుల ద్వారా బలవంతంగా అవుతుంది. అబార్షన్ తర్వాత శరీరం కూడా చాలా బలహీనంగా మారుతుంది. మందులు లేదా ఆపరేషన్లు ద్వారా అబార్షన్ చేసినా, అధిక రక్తస్రావం జరుగుతుంది. శరీరం తీవ్రంగా బలహీనపడుతుంది. శరీరంలో ఐరన్ లోపం ఏర్పడుతుంది. మైకం, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అబార్షన్ తర్వాత.. వైద్యులు శరీరం ఆరోగ్యం కోలుకోవడానికి సహకరించే మందులను మాత్రమే వైద్యులు ఇస్తారు. కానీ ఈ పరిస్థితిలో శరీరం, మనస్సు రెండింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. మెడిసిన్‌తో పాటు ఎలాంటి ఆహారాన్ని తీసుకుంటే సాధారణ జీవితం తిరిగి ప్రారంభమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. రోజువారీ ఆహారంలో ఐరన్, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు తప్పనిసరిగా ఉండాలి. ఇది సంక్రమణ ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో ఎర్ర రక్త కణాల మొత్తాన్ని పెంచుతుంది. ఖర్జూరం, బాదం, పాలకూర, దుంపలు, క్యారెట్లు, సిట్రస్ పండ్లు, యాపిల్స్ మొదలైన వాటిని తినవచ్చు. అబార్షన్ తరువాత శరీరంలో ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఈ సమయంలో ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇది మిమ్మల్ని డిప్రెషన్ నుంచి బయటపడేయడానికి, ఎర్ర రక్త కణాల స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. ఈ సమయంలో బాదం, అక్రోట్లను అధికంగా తినాలి. అలాగే కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవాలి. కాల్షియం గర్భస్రావం తర్వాత శరీరాన్ని పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఈ సమయంలో పాలు, డ్రై ఫ్రూట్స్, టోఫు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. తృణధాన్యాలు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

గర్భస్రావం తర్వాత జీర్ణ సమస్యలను తగ్గించుకోవడానికి ఓట్స్, బ్రౌన్ రైస్, క్వినోవా వంటి ఆహారాలను తీసుకోవాలి. అంతేకాకుండా చికెన్, చేపలను తప్పనిసరిగా ఆహారంలో ఉంచుకోవాలి.



# వర్షంలో తడిచారా?

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వర్షంలో ఒక్కోసారి తడిచిపోతుంటాం. దీంతో జలుబు, దగ్గు, జ్వరం.. వంటి సమస్యలు దాడి చేస్తాయి. ఈ సమయంలో యాంటీబయాటిక్స్ తీసుకోకుండా జ్వరం కావడం దాదాపు అసాధ్యం.కొన్నిసార్లు జ్వరం తగ్గినా.. జలుబు మాత్రం ఓ పట్టాన తగ్గదు. ఛాతీలో కఫం పేరుకుపోతుంది. పైగా, %జ్యూాణ% రోగి అయితే, ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. తేమ వాతావరణంలో ఊపిరితిత్తులలో కఫం చేరడం వల్ల దగ్గు, శ్వాస ఆడకపోవడం, గొంతు నొప్పి, ఛాతీ భారంగా ఉండటం, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి అనేక సమస్యలు వస్తాయి. కొంతమంది ఛాతీలో పేరుకుపోయిన కఫం తొలగించడానికి వేడి నీటి ఆవిరిని తీసుకుంటారు. మరికొందరు వేడి ద్రవ ఆహారాన్ని తీసుకుంటారు. అయితే ఈ కింది 4 రకాల పండ్లు ఈ సమయంలో తింటే జలుబు నుంచి సులువుగా బయటపడవచ్చు.యాపిల్ తింటే వెయ్యి రోగాలకు దూరంగా ఉండొచ్చు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లను నివారించడంలో యాపిల్స్ ఉపయోగపడతాయి. జ్వరం, జలుబు నుంచి త్వరగా కోలుకోవడానికి యాపిల్స్ సహాయం చేస్తాయి.వర్షాకాలంలో జామపండ్లు అధికంగా లభిస్తాయి. ఈ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు జామ నాలుక రుచిని పునరుద్ధరిస్తుంది. వ్యాధిని కూడా తొలగిస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడానికి రోజూ ఒక ఉసిరికాయ తినాలి. ఉసిరిలో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్‌ను నివారించడంలో సహాయపడుతుంది. ఈ సీజన్‌లో జలుబు, ఫ్లూ నుండి సురక్షితంగా ఉండటానికి సిట్రస్ పండ్ల రసం తాగాలి. ఈ పండ్ల రసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

# భోజనం చేసిన వెంటనే కునుకు తీస్తున్నారా?



చాలా మంది భోజనం ముగిసిన వెంటనే నిద్రపోతుంటారు. ఈ అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇంకొంత మంది భోజనం తర్వాత సిగరెట్ కాల్చుతారు. ఇలా చాలా మందికి భోజనం తిన్న తర్వాత రకరకాల అలవాట్లు ఉంటాయి.అయితే తెలిసో.. తెలియకో చేసే చేసే ఈ పొరబాట్లు పెద్ద సమస్యలకు కారణం అవుతుంటాయి. ముఖ్యంగా ఆహారం తిన్న తర్వాత శరీరంలో జీర్ణక్రియ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కాబట్టి, ఈ సమయంలో ఏదైనా తప్పు చేస్తే.. అది మీ జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఆహారం కూడా సరిగా జీర్ణం కాకపోవచ్చు. లంచ్, డిన్నర్ వంటి భారీ భోజనం తిన్న తర్వాత కొన్ని రకాల కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. అప్పుడే మెటబాలిజం బాగుంటుంది. వివిధ వ్యాధుల ప్రమాదాన్ని నివారించవచ్చు. భోజనం తర్వాత ఆహారం జీర్ణం కావడం వెంటనే ప్రారంభమవుతుంది. ఆహార కణాలు ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి, జీర్ణం చేయడానికి సమయం తీసుకుంటాయి. అందుకే మధ్యాహ్నం లేదా రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రపోకూడదు. కనీసం 30 నిమిషాలపాటు వాకింగ్ చేయాలి. ఆహారం తీసుకున్న తర్వాత ధూమపానం చేయడం అస్సలు మంచి అలవాటు కాదు. భారీ భోజనం తిన్న తర్వాత సిగరెట్ తాగితే ఊపిరితిత్తులను చికాకుపెడుతుంది. జీవక్రియపై చెడు ప్రభావం చూపుతుంది. అలాగే పండ్లు స్నాక్స్ కూడా తినకూడదు. భోజనానికి 2 గంటల ముందు పండ్లు తినాలి. అన్నం తిన్న తర్వాత పండ్లు తినకూడదు. ఈ అలవాటు జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. భోజనానికి ముందు స్నానం చేయడం మంచిది. భోజనం చేసిన తర్వాత స్నానం చేయడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. ఎట్టిపరిస్థితుల్లోనూ భోజనం చేసిన తర్వాత స్నానం చేయకూడదు. టీ, కాఫీలు తాగే అలవాటు మీకూ ఉందా? కానీ భారీ భోజనం తిన్న తర్వాత మాత్రం ఈ అభ్యాసం చేయకూడదు. లంచ్ లేదా డిన్నర్ తర్వాత టీ, కాఫీ తాగడం వల్ల గుండెల్లో మంట సమస్యలు వస్తాయి. పైగా శరీరంలో ఐరన్ శోషణకు కూడా ఆటంకం ఏర్పడుతుంది.



# ఈ లక్షణాలు ఉంటే షుగర్ ఉన్నట్లేనట

మధుమేహం ఉన్నవారిలో తరచూ నోరు పొడిబారుతూ ఉంటుంది. నోటిలో లాలాజల ఉత్పత్తి తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం ఇందుకు కారణం కావచ్చు అంటున్నారు నిపుణులు.పొడిబారిన నోరు మధుమేహంకు ఒకహెచ్చరిక సంకేతం. అదనంగా నోటిలో లాలాజలం తక్కువైతే మీ దంతాలు, చిగుళ్ళలో సమస్యలకు దారితీస్తుంది. మధుమేహం ప్రారంభ దశలో ఉన్నప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో వాటిని గుర్తించి చికిత్స తీసుకుంటే మంచిది. నిర్లక్ష్యం చేసి వదిలేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. యువకుల్లో షుగర్ తాలూక మొదటి లక్షణం అధిక దాహం. అతిగా మూత్రవిసర్జన. అలాగే, షుగర్ ఉన్న వారిలో ఆకలి ఎక్కువగా ఉంటుంది. షుగర్ వ్యాధితో బాధపడేవారు అకస్మాత్తుగా బరువు తగ్గుతారు. కంటి చూపు స్పష్టత తగ్గితే షుగర్ వచ్చినట్టే అంటున్నారు నిపుణులు. చిన్న పనులు చేసి అలసిపోతారు. షుగర్ వ్యాధితో బాధపడేవారు మానసిక ఆందోళనతో ఉంటారు. ఈ లక్షణాలు మీలో కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మీరు శ్వాస తీసుకునేటపుడు ఏదైనా పండిన వాసన పీల్చుతున్న అనుభూతి కలిగి ఉంటే, అది మధుమేహానికి సంబంధించిన ఒక సైడ్ ఎఫెక్ట్ అంటున్నారు నిపుణులు. వికారంగా అనిపించడం, తలతిరగడం కూడా మధుమేహానికి సంకేతంగా చెబుతున్నారు. కాళ్లలో తీవ్రమైన నొప్పి అధిక రక్త చక్కెర స్థాయిలు నరాలను దెబ్బతినవచ్చు. అలాగే, ఏదైనా గాయం అయినపుడు అది మానటానికి ఎక్కువ సమయం తీసుకుంటే కూడా మధుమేహానికి సంకేతం.

# అరటిపండే కదా అని చీప్‌గా చూడకండి



అరటిపండును శరీరానికి శక్తినిచ్చే పవర్‌హౌస్‌గా పేర్కొంటారు.. ఎందుకంటే.. అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. పండ్లలో అద్భుతమైన శక్తినిచ్చే పండు అరటి.. అని డైలీ ఒక్కటన్నా తినాలని చెబుతారు.. ఇది అన్ని కాలాలలో అందుబాటులో ఉంటుంది.. ఇంకా సరసమైన ధరకే లభిస్తుంది.. అందుకే.. పోషకాలతోపాటు తక్షణ శక్తినిచ్చే అరటిపండును చిరుతిండిగా అందరూ తింటారు.. అయితే.. రెగ్యులర్‌గా మీ ఆహారంలో అరటిపండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీనిని తినడం ద్వారా శక్తిని పొందడం నుంచి జీర్ణక్రియ, మానసిక, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.. ప్రతిరోజూ అరటిపండు ఎందుకు తినాలి.. ఇది తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పోషకాలు సమృద్ధిగా ఉంటాయి: అరటిపండ్లు పొటాషియం, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉండే సూపర్‌ఫ్రూట్.. ఇవి ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మొత్తం ఆరోగ్యం.. జీవశక్తి కోసం అనుకూలమైన.. రుచికరమైన చిరుతిండి.శక్తిని పెంచుతుంది: ఈ అద్భుతమైన పండు ఫ్రక్టోజ్, గ్లూకోజ్, సుక్రోజ్ మిశ్రమంతో శీఘ్ర శక్తిని అందిస్తుంది. ప్రీ-వర్కౌట్ కిక్ లేదా మిడ్-డే చిరుతిండికి బనానా పర్ఫెక్ట్.. అరటిపండ్లు శక్తితోపాటు సామర్థ్యాన్ని కొనసాగించడానికి ఒక మంచి ఎంపిక అంటూ పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. జీర్ణక్రియకు తోడ్పడుతుంది: అరటిపండులోని అధిక ఫైబర్ కంటెంట్ ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.. మృదువైన జీర్ణక్రియను నిర్ధారిస్తుంది. కడుపు సమస్యలతోపాటు జీర్ణ అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: అరటిపండులో పొటాషియం, విటమిన్ B6, ఫైబర్ ఉండటం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు, గుండె పనితీరును నియంత్రించడంలో సహాయపడుతుంది.

గుండె ఆరోగ్యానికి మంచిగా తోడ్పాటునందిస్తుంది. బరువు నిర్వహణ: అరటిపండ్లు వాటి ఫైబర్, నీటి కంటెంట్ కారణంగా సంపూర్ణత్వ అనుభూతిని అందించడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడతాయి, అనారోగ్యకరమైన చిరుతిళ్లను అరికట్టడంతోపాటు ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి. బరువు తగ్గించేందుకు సహాయపడతాయి. డిప్రెషన్‌ను దూరం చేస్తుంది: అరటిపండ్లు డిప్రెషన్, యాంగ్జయిటీ లక్షణాలను తగ్గించే న్యూరోట్రాన్స్‌మిటర్ అయిన సెరోటోనిన్‌ని విడుదల చేయడం ద్వారా మూడ్, ఎమోషనల్ శ్రేయస్సును కూడా పెంచుతాయి.

# సపోటా పండ్లు తింటున్నారా?



సపోటా పండ్లలో శరీరానికి కావాల్సిన అనేక రకాల పోషకాలు లభిస్తాయి. ఇందులో విటమిన్ A ఎక్కువ మోతాదులో లభిస్తుంది. చర్మం, కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలా చేస్తుంది.సపోటా పండ్లలో విటమిన్ C, విటమిన్ B కాంప్లెక్స్, ఖనిజాలు, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాకుండా రక్తపోటును నియంత్రిస్తాయి.సపోటాలో కాల్షియం, మాగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో పాటు ఇతర ఎముకల సమస్యలను తగ్గించేందుకు కూడా సహాయపడుతుంది. అలాగే ఇందులో ఫైబర్, ఫాస్పరస్, కాల్షియం కూడా లభిస్తాయి. వీటిని తినడం వల్ల ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. సపోటాలో ఉండే ఫ్రక్టోజ్ శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అంతేకాదు అలసట, నీరసం వంటి సమస్యలను తగ్గించేందుకు కూడా ఎంతగానో సహాయపడుతుంది.

అలాగే రోగనిరోధక శక్తిని పెంచేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది.సపోటాలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చిన్న పండులో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకంతో బాధపడేవారికి ఈ పండును తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్, ఆరెంజ్ కంటే ఎక్కువగా ఉండే ఈ పండులో విటమిన్ సి ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి చర్మ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. సపోటాలోని పొటాషియం రక్తపోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా గుండెపోటు ఇతర సమస్యలను తగ్గించేందుకు సహాయపడుతుంది. సపోటాలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. సపోటాలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుగుపరుస్తాయి. చర్మంపై ముడతలు, మచ్చలు తగ్గించి చర్మం మృదువుగా మెరిసేలా చేస్తుంది. యాంటీఆక్సిడెంట్, విటమిన్-సి కంటెంట్ ఈ పండులో అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వంటి విషపూరిత మూలకాలతో పోరాడుతుంది. జీవ కణాలకు కలిగే నష్టాన్ని నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను కూడా దూరం చేస్తుంది.

# కాసులిస్తేనే కాన్పులు

తన దగ్గర వచ్చే ప్రతి రోగి నుంచి ఏదో ఒక వంకతో డబ్బులు వసూలు చేస్తాడని, ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెబుకుంటున్నారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉంటే, ఇంకొక పక్క ఇలాంటి అవినీతిపరులైన డాక్టర్లు మరియు సిబ్బందిచే ప్రజలకు లభించవలసిన ఫలాలు అందని ద్రాక్షలా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియు జిల్లా వైద్యాధికారి మంజు వాణి వెంటనే స్పందించి, విచారణ చేపట్టి, డాక్టర్ బాబా బుడెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**జిల్లా ఆసుపత్రి సూపర్‌డెంట్ రోహిల్ కుమార్ వివరణ:**

జిల్లా ఆసుపత్రి నందు ప్రతిరోజు జరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లకు డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై జిల్లా ఆసుపత్రి సూపర్‌డెంట్ డాక్టర్ రోహిల్ కుమార్ కు వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని, ఉచితంగా చేయాల్సిన ఆపరేషన్లకు డబ్బులు వసూలు చేయడం తప్పేనని, ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# పర్యాటకానికి సొబగులు

అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో కొత్త ప్రాజెక్టులు 'కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదు. హెూటళ్లు, అతిథిగృహాలు నిర్మించి వదిలేస్తే ఉపయోగం ఉండదు. నిరంతరం వీటి. నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులు వస్తారు. అందుకే కొత్త ప్రాజెక్టులన్నీ ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలి. తెలంగాణాలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు ఆటవీ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. అవసరమైన చోట్ల రాత్రి విడిది. ఉండేలా. కాటేజీలను నిర్మించాలి. పారిశ్రామికవేత్తలకు ఆహ్వానంహైదరాబాద్ బయట సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్కు ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ" పార్క్ ఉంచాలి. గుజరాత్లోని జామ్నగర్లో ఆనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార పేరిట వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా రాష్ట్రానికి ఆహ్వానించాలి. వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉంది. అక్కడ ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలి. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్ తరహాలో ప్రకృతి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను పిలవాలి. యాదాద్రి రాజగోపురానికి బంగారు తాపడం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్టకూ టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలి. తితిదే మాదిరే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలి. యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి



సీఎం రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న వేములవాడ ఆలయ అర్చకులు. చిత్రంలో ఆది శ్రీనివాస్

పనులు చాలావరకు సగంలో అగాయి. ఇంరా చేయాల్సిన పనుల వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలి. కీసరగుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా నిర్మించాలి. ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీలు హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలి. ఇందులో తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త విధానం తయారు చేయాలి. వివిధ దేశాల నుంచి వచ్చేవారు. నేరుగా ఎయిర్పోర్ట్ నుంచి ఆసుపత్రికి వెళ్లి వైద్యుల అపాయింట్మెంట్, చికిత్స తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలి' అని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పచ్చ తోరణం

అమరావతి, మంగళగిరి, ఆగస్టు 30: 'భావితరాల భవిష్యత్తు అంతా పర్యావరణం మీదే ఆధారపడి ఉంది. అలాంటి పర్యావరణాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసింది. అందుకే కూటమి ప్రభుత్వం పర్యావరణ సంస్కరణకు ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా చెట్ల పెంపకాన్ని చేపడుతున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి మంగళగిరిలోని ఎకోపార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఎర్రచందనం స్మగ్లర్ల ఆట కట్టిస్తామని, డ్రోన్ టెక్నాలజీతో స్మగ్లింగ్‌ను అడ్డుకుంటామని చెప్పారు. ఇకపై స్మగ్లింగ్ కోసం అడవుల్లో అడుగు పెట్టేవారికి అదే చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో జపాన్ టెక్నాలజీ మియాబకీ విధానంలో నగర వనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాష్ట్రాన్ని జీవవైవిధ్యానికి చిరునామాగా తీర్చిదిద్దుతామన్నారు. 13 వన్య సంరక్షణా కేంద్రాలు, మూడు జాతీయ పార్కులు, రెండు జూ పార్కులు, ఒక టైగర్ పార్కు, ఒక ఏనుగుల సంరక్షణ కేంద్రం రాష్ట్రానికి రాబోతున్నాయని చెప్పారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల వద్ద 5,300 ఎకరాల విస్తీర్ణంలో దేశంలోనే అతిపెద్ద పులుల అభయారణ్యం వస్తుందన్నారు. పులులను చూసేందుకు వీలుగా సఫారీని కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించే బాధ్యతను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మీద పెట్టామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండేసి మొక్కలను నాటితే ఒక్క సంవత్సరంలోనే పది కోట్ల చెట్లు వచ్చేస్తాయన్నారు. 'ఈ ఏడాది రాష్ట్రంలో కోటి మొక్కలను నాటుతున్నాం. ఈ మొక్కల పెంపకం వలన 0.33 శాతం పచ్చదనం పెరుగుతుంది. ఇదొక ఉద్యమంగా తీసుకుపోతే మనం అనుకున్న లక్ష్యాన్ని తేలికగా చేరుకోవచ్చు' అని చెప్పారు. మంగళగిరి ఎకో పార్కును చూస్తే చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. 'ఎకో పార్కుతోపాటు ఓ పక్క ఎయిమ్స్, మరో పక్క ఏపీయస్పీ ఆరవ బెటాలియన్... రాజధాని అమరావతి నడిబొడ్డులో ఇంత బ్రహ్మాండమైన ఎకో పార్కు ఉందంటే చాలా సంతోషం కలుగుతోంది. ఇక్కడికి వస్తే మరో ప్రపంచానికి వచ్చిన ఫీలింగ్ కలుగుతోంది. ఇక్కడే ఇల్లు కట్టుకుని ఉండిపోవాలని అనిపిస్తుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ ఎకోపార్కుకు రోజుకు మూడొందల మంది వాకింగ్ వస్తున్నారని, త్వరలోనే ఈ సంఖ్య మూడు వేలు కావాలని ఆకాంక్షించారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. 'పర్యావరణంలో పెనుమార్పులు వస్తున్నాయి. దీనివలన తుపానులు, క్లౌడ్ బరెస్టులు జరుగుతున్నాయి. కేరళలో ఇదే జరిగింది. వీటి నివారణకు ఏకైక మార్గం చెట్ల పెంపకం ఒక్కటే. అందుకే పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు చెట్ల పెంపకంపై దృష్టి పెట్టాలి. అమరావతి రాజధానిని బ్లూ అండ్ గ్రీన్ కాన్సెప్ట్‌తో నిర్మిస్తున్నాం. ఇందులో 52 శాతం పచ్చదనం ఉంటుంది. గత అయిదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం గతంలో తాము అడవుల్లో పెంచిన ఎర్రచందనాన్ని పెద్దఎత్తున స్మగ్లింగ్ చేయించింది. రుషికొండను నాశనం చేసి జగన్ ప్యాలెస్ కట్టుకున్నారు. ఇక్కడ ఎకో పార్కు సుందరంగా ఉందని పవన్‌కల్యాణ్ కూడా ఓ ప్యాలెస్ కట్టుకుంటే మీరు ఊరుకుంటారా..? కానీ, పవన్ అలా చేయరు. వేరేవారు కట్టినా తాట తీస్తారు. అదీ ఆయన మనస్తత్వం. మేం చెట్లు పెంచుతాం కానీ... ఎక్కడా ఒక్క చెట్టుకూడా కొట్టనివ్వం అని ప్రజలకు హామీ ఇస్తున్నాం' అని చెప్పారు. సమాజంలో జీవ వైవిధ్యం తప్పనిసరని, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అప్పుడే భవిష్యత్తు ఉంటుందన్నారు. జీవ వైవిధ్యానికి రాష్ట్రం ఓ చిరునామాగా మారాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో 32 కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నగర వనాలను పెంచుతామన్నారు. 2047 నాటికి ఏపీ నంబర్‌వన్ రాష్ట్రంగా మారాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి కచ్చితంగా మరిన్ని పెట్టుబడులు తెస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని, పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ ఏసురత్నం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరామ్, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెట్లను ఇష్టానుసారం నరికివేసి పర్యావరణాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తే తాము పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వన మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది సమిష్టి బాధ్యత అన్నారు. ఇపుడు మనం నాటే చెట్లు మన భావితరాల వారి భవిష్యత్తు కోసమన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. వాతావరణాన్ని పర్యరక్షించుకుంటే తప్ప మానవజాతికి మనుగడ లేదన్నారు. మొక్కల పెంపకాన్ని, వృక్షసంపద, పచ్చదనం పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకుని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వనమహోత్సవంలో పాల్గొనాలని పవన్ పిలుపునిచ్చారు. వన మహోత్సవ ప్రారంభం సందర్భంగా ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'రాష్ట్రంలో 29శాతమే పచ్చదనం ఉంది. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలి. ఇదే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది. మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ద్వారా 50 శాతం పచ్చదనంతో నిండాలి. దేశీయ జాతి మొక్కలను ఎంపిక చేసుకోవాలి. తద్వారా జీవ వైవిద్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చు. కార్తీక మాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలి. వేప, రావి, ఉసిరి, చింత, కానుగ, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెంమారేడు, కదంబం, జమ్మి, సీతా అశోక, వెలగ, సీతాఫలం వంటి ఎన్నో రకాలు అందరికీ ఉపయోగపడతాయి. వేగంగా పెరుగుతాయని.. కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలు నాటితే వాటివల్ల పర్యావరణానికి మేలు కంటే కీడు అధికంగా ఉంటుంది. అందువల్ల కోనోకార్పస్ మొక్కల్ని నాటడం మానేయాలి' అని పవన్ సూచించారు.

# ఎవరున్నా వదలొద్దు

అమరావతి, ఆగస్టు 30 ముంబై నటి కేసును పూర్తి పారదర్శంగా దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వమే మాఫియాగా మారి ఒక మహిళను, ఆమె కుటుంబాన్ని దారుణంగా వేధించిన ఈ కేసులో ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టొద్దన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు, శాంతిభద్రతలపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్షించారు. ముంబై నటిని వేధించిన వైపీఎస్ మాఫియా, గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కాలేజీ బాలికల హాస్టల్‌లో సీక్రెట్ కెమెరా వివాదం, మదనపల్లె ఫైళ్ల దహనం కేసులో పురోగతి, మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు తదితర అంశాలపై చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులంటే జాతీయ స్థాయిలో మంచి పేరు, గౌరవం ఉండేవని, గత ఐదేళ్లలో మాఫియాలా వ్యవహరించిన కొందరు ఐపీఎసల వల్ల ఏపీ పోలీస్ ఇమేజ్ దెబ్బతిందని సీఎం వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయి శాంతిభద్రతల సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత ఏపీ ఐపీఎసలకు ఒకప్పుడు ఉండేదని, ఇప్పుడు ఒక్కొక్కటి వింటుంటే అసహ్యం వేస్తోందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఏపీ పోలీసు ప్రతిష్ట పెరగాలంటే ముంబై నటి కేసు పూర్తి పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడా పొరపాటు లేకుండా, ఎవరు తప్పు చేసినా వదలకుండా చట్టం ముందు నిలబెట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలా.. రాజకీయ నాయకులా.. ఐపీఎస్ అధికారులా.. అనేది చూడకుండా తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవాలని నిర్దేశించారు. గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కళాశాల మహిళా హాస్టల్‌లో రహస్య కెమెరా వివాదంపైనా సీఎం ఆరా తీశారు. ఆ ఘటన వెనకున్న వ్యక్తుల్ని శిక్షించాలని, కుట్రకోణాన్ని పరిశీలించి, ఉంటే వదిలి పెట్టొద్దన్నారు. విద్యార్థినులకు పూర్తి భరోసా కల్పించి, వారిని రెచ్చగొడుతున్న వారిపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఆడపిల్లల జోలికి ఎవరొచ్చినా ఊరుకోవద్దని, వారి భద్రతే ప్రభుత్వానికి ముఖ్యమని స్పష్టం చేశారు. మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో పురోగతి, గత ప్రభుత్వంలో భూ అక్రమాలపైనా సీఎం ఆరా తీశారు. వైసీపీ బాధితులు వేలల్లో ఉన్నారని, అందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులపై ఉందన్నారు. ఏపీ ఫైబర్ నెట్ కేసులో పురోగతి గురించి తెలుసుకున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్‌లో అవినీతిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యపాన నిషేధం పేరుతో ప్రజల్ని వంచించి మరోవైపు పేదల రక్తాన్ని నాసిరకం మద్యంతో పీల్చేసిన వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని అన్నారు. కీలకమైన కేసుల్లో పకడ్బందీ సాక్ష్యాలు సేకరించి బాధ్యులను జైలుకు పంపాలని చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా పాల్గొన్నారు. ముంబై నటి వ్యవహారంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్రం ప్రతిష్ఠను మంటగలిపిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఇక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు మాట్లాడారు.

# హాస్టల్ బాత్రూంలో కెమెరా కళ్లు!



మచిలీపట్నం/గుడ్లవల్లేరు/జేఎన్టీయూకే, ఆగస్టు 30 కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లలో 'హిడెన్' కెమెరాల కలకలం రేగింది. బాలికల వసతి గృహంలోని మూడు బాత్‌రూమ్‌లలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసి వీడియోలు తీశారనే అంశంపై గత రెండురోజులక్రితం విద్యార్థినులు కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అయితే, దీనిపై తక్షణమే స్పందించాల్సిన యాజమాన్యం.. విచారణ చేస్తున్నామని, చర్యలు తీసుకుంటామని చెబుతూ కాలయాపన చేసిందని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా వసతిగృహం నుంచి బయటకు వచ్చి వద్ద పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. 'ఉయ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. వసతిగృహంలోని వాష్‌రూమ్‌కు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో ఈ అంశం సోషల్ మీడియా ద్వారా వెలుగు చూసింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు తక్షణమే స్పందించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. కాగా, తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం రోజు రోజంతా విద్యార్థినులు ఆందోళన చేశారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో కొందరు విద్యార్థినీ, విద్యార్థుల మధ్య నెలకొన్న విభేదాలు బాలికల వసతిగృహంలోని వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసేవరకు వెళ్లినట్లు సమాచారం. విద్యార్థినులు వాష్‌రూమ్‌లోకి వెళ్లిన సమయంలో హిడెన్ కెమెరాల ద్వారా తీసిన వీడియోలు అదే కళాశాలకు చెందిన బాలుర వసతిగృహంలోని కొందరికి అందినట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు 300 వరకు వీడియోలు తీశారని పేర్కొన్నారు. విద్యార్థినులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు బాలికల వసతి గృహానికి వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. హిడెన్ కెమారాలు ఏర్పాటు చేశారనే అంశంలో అనుమానితుడి లాప్‌ల్యాప్, అతనికి సహకరించిందనేఆరోపణలున్న మరో విద్యార్థినికి చెందిన ల్యాప్‌టాపలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని విద్యార్థినులు, కళాశాల యాజమాన్యం ఎదుట ఓపెన్ చేసి పోలీసులు పరిశీలించారు. ఈ ఘటనలో అనుమానితుడిగా ఉన్న ప్రకాశం జిల్లా పుల్లలచెరువు గ్రామానికి చెందిన బీటెక్ తుది సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదేవిధంగా అతనికి సహకరించినట్లుగా అనుమానిస్తున్న ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన విద్యార్థినితోపాటు, మరో విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫైనలియర్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకోకముందే 'ఇలాంటి ఘటనకు పాల్పడతావా' అంటూ కొందరు విద్యార్థులు అతనికి దేహశుద్ధి చేశారు. వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాల ఏర్పాటు అంశం వివాదాస్పదం కావడంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తక్షణం స్పందించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ఘటనా స్థలానికి వెళ్లారు. విద్యార్థినీ, విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. రెండురోజుల క్రితమే ఈ ఘటనపై కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశామని, అయినా వారు పట్టించుకోలేదని తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన వారిపైనే చర్యలు తీసుకుంటామని లెక్చరర్లు తమపై బెదిరింపులకు పాల్పడ్డారని వాపోయారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం జరిగే వరకు కళాశాలకు వెళ్లేదిలేదని తేల్చి చెప్పారు. తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ వసతిగృహం ఎదుట భైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతోపాటే కూర్చుని మాట్లాడుతూ.. ఈ ఘటనను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఇలాంటి ఘటన జరగడం హేయమని అన్నారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతిగృహం వార్డెన్, కళాశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అయినా శుక్రవారం సాయంత్రం వరకు విద్యార్థినులు ఆందోళన కొనసాగించారు. కలెక్టర్, ఎస్పీలతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మన ఇంటిలో ఆడబిడ్డలకు కష్టంవస్తే ఏవిధంగా స్పందిస్తామో, ఈ ఘటనలోనూ అదేవిధంగా స్పందించాలని అన్నారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని నిష్పక్షపాతంగా పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు. ఇదిలావుంటే, కళాశాల వాష్‌రూములలో కెమెరాలు పెట్టిన వ్యక్తుల ను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థినుల ఆందోళన నేపథ్యంలో వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీసులు సాంకేతిక పరికరాలను వినియోగించి కాలేజీలోని ప్రతిగదినీ జల్లెడ పట్టారు. అదేవిధంగా బాత్‌రూమ్‌లలోనూ నిశితం గా గాలించారు. ఈ గాలింపు ప్రక్రియ సుమారు నాలుగు గంటలకు పైగానే సాగింది. అయితే.. ఎలాంటి కెమెరాలు లభించలేదని పోలీసులు తెలిపారు. దీంతో విద్యార్థినులు నిరసన విరమించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాల ఘటనపై జేఎన్టీయూకే(కాకినాడ) ఇన్‌చార్జి వీసీ కేవీఎసజీ మురళీకృష్ణ విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. ఆ కళాశాల జేఎన్టీయూకే పరిధిలోకి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ఇన్‌చార్జి ఉమన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్సెస్ డైరెక్టర్ యూవీ రత్నకుమారి, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఏఎసఎన్ చక్రవర్తిలతో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. కాగా, శుక్రవారం బాలికల వసతి గృహానికి చేరుకుని యాజమాన్యం, విద్యార్థినులతో మాట్లాడి వివరాలు సేకరించినట్టు రవీంద్రనాథ్ తెలిపారు.

# రెండ్రోజుల పాటూ అతి భారీ వర్షాలకు ఛాన్స్




ఆంధ్రప్రదేశ్‌కు వాన ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు ఊపందుకున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా ముసురు వాతావరణం కనిపిస్తోంది. రెండు రోజులుగా పలు జిల్లాల్లో వానలు పడుతున్నాయి. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం తీవ్ర అల్పపీడనంగా మారింది. అల్పపీడనం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు కదులుతోంది.. ఆదివారం తెల్లవారుజాముకు వాయుగుండంగా బలపడుతుందని అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ప్రభావంతో నేడు ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో ఓ మోస్తరు నుంచి భారీ వానలకు అవకాశం ఉందంటున్నారు. ఆదివారం పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయంటున్నారు. ఇవాళ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి అంటున్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. అయితే ఈ వాయుగుండం తుఫాన్‌గా మారే సూచనలు లేవని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఏపీలో ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనంతపురం, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీగా వానలు పడే అవకాశం ఉందన్నారు. అలాగే అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. శుక్రవారం కురిసిన వానలకు పలు జిల్లాల్లో వీధులు, రోడ్లు, కాలువలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఈ వానలతో ఇబ్బందిపడ్డారు. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా కుంతలంలో 45.5, కడప జిల్లా పెద్దపసుపల్లలో 37, అనకాపల్లి జిల్లా పరవాడలో 35.29, ప్రకాశం జిల్లా ఈదరలో 34.5, నంద్యాల జిల్లా పెద్దదేవళాపురంలో 34, కాకినాడ జిల్లా చొల్లంగిపేటలో 30మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల పాటూ భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందంటున్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net